VELTHURU TELUGU DAILAY

# వెలుతురు

## తెలుగు దిన పత్రిక

హైదరాబాద్
సోమవారం 06.04.2026

సంపుటి: 07 సంచిక: 300
పేజీలు: 12 వెల: రూ. 5/

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA I ANDHRA PRADESH

Velthuru Newspaper



బెజ్జంకి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామి వారిని దర్శించుకొన్న కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
–కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05



### క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం: సీఎం రేవంత్‌రెడ్డి

2

క్రీడా అభివృద్ధి కోసం దక్షిణ కొరియా పర్యటన చేసినట్లు వెల్లడించారు

అంతర్జాతీయ ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు


క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని చెప్పారు



### ఫేస్‌బుక్ పరిచయం.. రూ.2.36 కోట్ల మోసం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

ఫేస్‌బుక్‌లో మహిళ పేరుతో పరిచయమైన గుర్తుతెలియని వ్యక్తుల మాటలు నమ్మి ఓ వ్యక్తి రూ.2.36 కోట్లు పోగొట్టుకున్నాడు. 'ఫేస్‌బుక్ స్టోర్'లో కొనుగోలు, అమ్మకాలతో లాభాలు వస్తాయన్న బూటకపు మాటలతో మూడున్నర నెలల వ్యవధిలో ఈ డబ్బు బదిలీ చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో సైబరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. హైదరాబాద్‌లోని కొండాపూర్ ప్రాంతంలో నివసించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగి వీరభద్రరావుకు గతేడాది ఆగస్టులో ఫేస్‌బుక్‌లో ఒక ఫ్రెండ్ రిక్వెస్ట్ వచ్చింది. కోరా పేరుతో పరిచయం చేసుకున్న మహిళ.. తనది సింగపూర్ అని.. ప్రస్తుతం ముంబయిలో పనిచేస్తున్నట్లు చెప్పేది. ఇద్దరి మధ్య కొన్నిరోజులు చాటింగ్ జరిగాక ఫోన్ నంబర్లు మార్చుకున్నారు. ప్రస్తుతం తన తల్లి.. సవతి తండ్రితో కలిసి హైదరాబాద్‌లో ఉంటున్నట్లు కోరా చెప్పేది. తనకు జర్మనీ సహా దేశవిదేశాల్లో స్నేహితులున్నారంటూ ఫేస్‌బుక్ గ్రూపులో వీరభద్రరావును యాడ్ చేసింది.



### బీఆర్ఎస్‌లోకి వెళ్లే ప్రసక్తే లేదు.. పిచ్చి ప్రచారాలు మానుకోండి: ఈటల

వెలుతురు ఏప్రిల్ 05:

మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు. శామీర్‌పేటలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "ఎలాంటి తప్పు చేయకున్నా మెడలు పట్టి బయటకు గెంటేసిన బీఆర్ఎస్ పార్టీలోకి మళ్లీ వెళ్తున్నానని పిచ్చి ప్రచారాలు చేస్తున్న వారికి చెబుతున్నా.. పార్టీలు మారే పరిస్థితి లేదు. పార్టీలు మారడం దుస్తులు మార్చినంత సులభం కాదు. నన్ను ఎన్నో అవమానాలకు గురి చేస్తూ రాత్రికి రాత్రే బీఆర్ఎస్ నుంచి బర్తరఫ్ చేశారు. అధికార బలంతో వ్యక్తిగతంగానూ తీవ్ర ఇబ్బందులకు గురి చేశారు. ఇప్పుడేమో ఈటల పార్టీ మారుతున్నారని కరీంనగర్‌లో కొందరు పోస్టర్లు వేయడం.. ఆరోపణలు చేయడం నన్ను బాధించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ పార్టీలు మారే పరిస్థితి రాదు" అని పేర్కొన్నారు.



# తెలంగాణ హైకోర్టు జోన్IIకు శంకుస్థాపన

100 ఎకరాల విస్తీర్ణంలో భారీ హైకోర్టు సముదాయం నిర్మాణం

ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా నిధులు మంజూరు

కోర్టు గదులు, పరిపాలనా భవనాలు, ఆర్కైవ్స్, నివాస వసతులు–సమగ్ర ప్రాంగణం

న్యాయ శిక్షణ, అవగాహన కార్యక్రమాల కోసం ప్రత్యేక ఆడిటోరియం

**అత్యాధునిక న్యాయ సముదాయం నిర్మాణానికి శ్రీకారం**

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 05:

రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జోన్II భవన నిర్మాణా పనులకు ఆదివారం రోజున సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ ఎస్.వి. భట్టి,జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ,జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్‌కుమార్ సింగ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామక్రిష్ణా రావు, డీజీపీ శివధర్ రెడ్డిలు హాజరయ్యారు. హైకోర్టు భవన నమూనా ఫోటో ప్రదర్శన ను తిలకించిన సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్.భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ మాట్లాడుతూ, ఇక్కడ రానున్న తెలంగాణ హైకోర్టు సముదాయం దేశంలోనే అత్యుత్తమ హైకోర్టుగా నిలుస్తుందని అన్నారు. కోర్టు గదులు, పరిపాలనా భవనాలు,

..మిగతా 2లో



# సిద్ధాంతమే బీజేపీ బలం

అట్టడుగునున్న పేదవాడికి సైతం అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలన్నదే బీజేపీ సిద్ధాంతం

2047 నాటికి భారత్ ను ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా మార్చాలన్నదే మా లక్ష్యం

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటిపై పార్టీ జెండాను ఎగరేసిన కేంద్ర మంత్రి

బీజేపీ కార్యకర్తలందరికీ పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బండి సంజయ్

కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05:

భారతీయ జనతా పార్టీ వరుసగా మూడుసార్లు అధికారంలోకి రావడంతోపాటు ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించడానికి ప్రధాన కారణం పార్టీ సిద్ధాంత బలమేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అట్టడుగునున్న చిట్ట చివరి పేదవాడికి సైతం అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందించాలనే బీజేపీ అంత్యోదయ సిద్ధాంతమని, వాటిని తూ.చ తప్పకుండా అమలు చేస్తున్న మహానేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని కొనియాడారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు బండి సంజయ్ కుమార్ ఆదివారం రోజున ఉదయం తన నివాసంపై పార్టీ జెండాను

..మిగతా 2లో

## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్

దేశ సేవే పరమ ధర్మంగా భావించి ఆచరించిన నాయకుడు

చనిపోయేదాకా ఎంపీగా కొనసాగిన నేత

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

బాబూ జగ్జీవన్ రామ్ కు ఘన నివాళి అర్పించిన కేంద్ర మంత్రి

కరీంనగర్ మేయర్ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించిన బండి సంజయ్

2





### మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

2



2

## మార్పు కోసం ఓటు కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు

తెలంగాణ మోడల్‌నే కేరళంలో అమలు చేస్తాం

రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి


## అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

డీజీపీ శివధర్ రెడ్డి

పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యా సేవలు: సైబరాబాద్ సీపీ డా.ఎం. రమేష్

2





### రాజన్న, మల్లన్న.. గ్యాస్‌కు లోటులేదన్నా

2

### బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

2



# సిద్ధాంతమే బీజేపీ బలం

**మొదటి పేజీ తరువాయి**

ఎగరేశారు. నేడు (ఏప్రిల్ 6) బీజేపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ కార్యకర్తలందరికీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు... "2 సీట్లతో మొదలైన బీజేపీ ప్రస్థానం నేడు నరేంద్రమోదీ నాయకత్వంలో కేంద్రంలో 12 ఏళ్లుగా అప్రతిహత పాలన కొనసాగుతోంది. 2 సీట్లతో ఏం సాధిస్తారని వెక్కిరించిన పార్టీలే బీజేపీ దెబ్బకు కాలగర్భంలో కలిశాయి. దీనికి కారణం బీజేపీ సిద్ధాంత బలం, జాతీయవాద భావాలే. చిట్ట చివరి పేదవాడి వరకు ప్రభుత్వ పథకాలు అందించాలనే పండిట్ దీన్ దయాళ్ అంత్యోదయ సిద్ధాంతాలను అమలు చేస్తున్న ప్రభుత్వం మోదీదే"అని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ పాలనా విజయాలను ప్రస్తావిస్తూ..."ఆర్టికల్ 370 రద్దుతో కశ్మీర్ ప్రజలకు స్వాతంత్ర్యం అందించారు. అయోధ్య రామ మందిర నిర్మాణంతో కోట్లాది హిందువుల ఆకాంక్షను నెరవేర్చారు. ట్రిపుల్ తలాఖ్ రద్దు, సీఏఏ, వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఆమోదం వంటి విప్లవాత్మక చర్యలు తీసుకున్న ఘనత కూడా మోదీ ప్రభుత్వానిదే. ఆపరేషన్ సింధూర్, సర్జికల్ స్ట్రయిక్స్ తో శత్రుదేశాల వెన్నులో వణుకు పుట్టించిన నేత మోదీ"అని పేర్కొన్నారు. 25 కోట్ల మంది ప్రజలను పేదరికం నుండి బయట పడేయడమే కాకుండా దేశ ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న నేత మోదీ"అని కొనియాడారు. 2047 నాటికి భారత్ ను ప్రపంచంలోనే నెంబర్ వన్ దేశంగా మార్చాలనే ధ్రుఢ సంకల్పంతో మోదీ ప్రభుత్వం చేస్తున్న క్రుషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

## మార్పు కోసం ఓటు – కాంగ్రెస్‌తోనే భవిష్యత్తు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05: కేరళంలో యూడిఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల మాదిరిగానే ప్రజలకు ఇచ్చే ప్రతి హామీని కచ్చితంగా అమలు చేస్తామని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార & పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.
మావేలిక్కర అసెంబ్లీ నియోజకవర్గంలో యూడిఎఫ్ అభ్యర్థి ముతర రాజ్‌కు మద్దతుగా ఆదివారం నాడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరు గ్యారెంటీలను పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందని తెలిపారు. అదే విధంగా కేరళంలో కూడా యూడిఎఫ్ ప్రభుత్వం ఏర్పడితే ఐదు గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేరళంలో గత పది సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎల్‌డిఎఫ్ పాలన ప్రజలను నిరాశపరిచిందని విమర్శించారు. అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, పెట్టుబడుల ఆకర్షణ వంటి కీలక రంగాల్లో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. "కేరళం ప్రజలు ఈసారి స్పష్టమైన మార్పు కోరుకుంటున్నారు. పది సంవత్సరాల అసమర్థ పాలనకు ముగింపు పలికి, అభివృద్ధి, పారదర్శక పాలన కోసం యూడిఎఫ్‌కు అధికారం అప్పగించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా విభజన రాజకీయాలు చేస్తూ ప్రజల మధ్య విభేదాలు పెంచే బీజేపీకి కేరళం లో స్థానం లేదని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలకు నిజమైన ప్రత్యామ్నాయం యూడిఎఫ్ మాత్రమేనని స్పష్టం చేశారు. "ఇది సాధారణ ఎన్నిక కాదు... కేరళం భవిష్యత్తును నిర్ణయించే ఎన్నిక. ప్రజలు సరైన నిర్ణయం తీసుకుని ఎల్‌డిఎఫ్ ప్రభుత్వాన్ని గద్దె దించి, యూడిఎఫ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి ప్రచారానికి ప్రతిచోట ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

## మంత్రి సీతక్కపై ప్రశంసల జల్లు కురిపించిన ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:
ఏలప్పార, ఇడుక్కి జిల్లాలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచార సభలో తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్కపై ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ప్రశంసల వర్షం కురిపించారు. ఇదుపు జిల్లాలో పలు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారాన్ని సీతక్క పర్యవేక్షిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇడుక్కి జిల్లాలోని ఏలప్పార లో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సీతక్క తన కృషి, పట్టుదలతో ఎదిగిన గొప్ప నాయకురాలని ఆయన కొనియాడారు. సీతక్క ఒక గొప్ప ఫైటర్, హార్డ్‌వర్కింగ్ మహిళగా ఎప్పటికప్పుడు ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని ఖర్గే పేర్కొన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పరితపిస్తూ, అడవుల్లో తిరుగుతూ ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని సేవలు అందిస్తున్న నాయకురాలని ఆయన అభినందించారు. ప్రజలతో నేరుగా మమేకమై, వారి కష్టసుఖాలను అర్థం చేసుకుని సేవ చేయడం సీతక్క ప్రత్యేకత అని ఖర్గే చెప్పారు. ఆమె సేవాభావం, నిబద్ధత దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రిగా నియమించినట్లు ఆయన వెల్లడించారు.

## క్రీడల్లో తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలుపుతాం: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:
జాతీయ స్థాయిలో పోలీసులకు పోటీలు నిర్వహించడం సంతోషకరమని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన 'ఆల్ ఇండియా పోలీసు ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా ఉన్న 34 పోలీసు విభాగాలు ఇందులో పాల్గొన్నాయన్నారు. ఈ టోర్నీకి బీఎన్ మల్లిక్ పేరు పెట్టడం చాలా గొప్ప నిర్ణయమని చెప్పారు. పోలీసు స్పైగా బీఎన్ మల్లిక్ దేశానికి గొప్ప సేవలు అందించారని తెలిపారు. "ఒలింపిక్స్ పతకాల గెలుపులో మనం చాలా చిన్న దేశాలకంటే వెనుకబడి ఉన్నాం. దేశంలో యువతకు సరైన క్రీడా సదుపాయాలు లేవు. సదుపాయాల కల్పనపై అధ్యయనం కోసం దక్షిణ కొరియాలో పర్యటించాం. తెలంగాణను దేశానికే ఆదర్శంగా నిలపాలని నిర్ణయించుకున్నాం. అంతర్జాతీయ క్రీడా ప్రమాణాలతో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. వివిధ క్రీడల్లోని ప్రముఖులను ఇందులో భాగస్వాములను చేశాం. తెలంగాణ ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తోంది. బాక్సర్ నిఖత్ జరీన్‌కు రూ.2 కోట్లు ఇచ్చి ప్రోత్సహించాం. క్రికెటర్ సిరాజ్‌కు రూ.కోటి, ఇంటి స్థలం ఇచ్చి సత్కరించాం.. డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రీడల్లో రాణించాల్సిన యువత మత్తుబారిన పడటం బాధాకరం. పంజాబ్ వంటి రాష్ట్రాల్లో యువత డ్రగ్స్ బారినపడి జీవితాలు నాశనం చేసుకున్నారు. ఇటీవల కాలంలో హైదరాబాద్‌లో కూడా డ్రగ్స్ కల్చర్ పెరిగింది.

## రాజన్న, మల్లన్న.. గ్యాస్‌కు లోటులేదన్నా

వేములవాడ వెలుతురు ఏప్రిల్ 05:
వేములవాడ రాజన్న ఆలయం, శ్రీశైలం మల్లన్న క్షేత్రాల అధికారులు గతంలో తీసుకున్న ఓ నిర్ణయం ప్రస్తుత గ్యాస్ కొరత సమయంలో కలిసివస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రభావంతో అనేకచోట్ల గ్యాస్ కొరత తీవ్రంగా ఉన్నా.. ఈ క్షేత్రాల్లో భక్తులకు అన్నదానం ఎలాంటి లోటులేకుండా కొనసాగుతోంది. ఇందుకు కారణం వీటికి గ్యాస్ డీలర్‌షిప్ ఉండడమే. వేములవాడ రాజన్న ఆలయంలో ఆది, సోమవారాల్లో కనీసం వెయ్యి, మిగతా రోజుల్లో 500600 మంది భక్తులకు అన్నదానం చేస్తుంటారు. శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జునస్వామి దేవస్థానంలో శని, ఆది, సోమవారాల్లో నిత్యం 10 వేలమంది, ఇతర రోజుల్లో దాదాపు 6 వేలమందికి అన్నప్రసాద వితరణ చేస్తున్నారు. రెండు ఆలయాలకు సొంతంగా గ్యాస్ డీలర్‌షిప్ ఉండటంతో అన్నదానం, అటు ప్రసాదాల తయారీకి గ్యాస్ సమస్య లేదు. ఉమ్మడి ఏపీగా ఉన్న సమయంలో ప్రధాన ఆలయాలకు గ్యాస్ డీలర్‌షిప్‌లు ఇచ్చేందుకు ఆయిల్ కంపెనీలు ముందుకొచ్చాయి. అప్పట్లో ఈ రెండు క్షేత్రాలు వినియోగించుకున్నాయి.

# అక్షయ విద్యా ఫౌండేషన్ సేవలు ప్రశంసనీయం

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:
అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి సీట్లు పొందిన విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులను గౌరవించేందుకు శని వారం సైబరాబాద్ సీపీ కార్యాలయం ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ బి. శివధర్ రెడ్డి సైబరాబాద్ హెడ్ క్వార్టర్ లో పికిల్‌బాల్ కోర్టును ప్రారంభించారు. అనంతరం ఆయన ఆటలో పాల్గొని కొంతసేపు ఆడారు. ఈ కార్యక్రమానికి డీజీపీ బి. శివధర్ రెడ్డి, పోలీసు అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్, అక్షయ విద్యా ఫౌండేషన్ చైర్మన్ జే. వివేక్ ఆనంద్, వ్యవస్థాపకుడు మరియు ఉపాధ్యక్షుడు టి. ప్రసాద్, వ్యవస్థాపకుడు మరియు ట్రస్టీ ఎస్. జనార్ధన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు విద్యార్థులను అభినందిస్తూ వారి భవిష్యత్తుకు శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకున్న ప్రతి విద్యార్థి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. డీజీపీ బి. శివధర్ రెడ్డి మాట్లాడుతూ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షల్లో సీట్లు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ, వారి విజయానికి కారణమైన తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు, ఫ్యాక్టరీలు నిర్వహిస్తున్నవారు అవసరం ఉన్నవారి కోసం కొంత భాగాన్ని కేటాయించడం ఎంతో గొప్ప విషయమని అన్నారు. ఈ దిశగా ఎస్. జనార్ధన్ వారి కుమారుడు టి. ప్రసాద్ అక్షయ విద్యా ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవలను ప్రశంసించారు. సమాజానికి ఇటువంటి ఫౌండేషన్లు ఎంతో అవసరమని, నాశనం కాని అక్షరానికి నాందిగా అక్షయ విద్యా ఫౌండేషన్ నిలుస్తోందన్నారు. అలాగే విద్య సరిగా లేని ప్రాంతాల్లో ప్రజల దృష్టి, ప్రభుత్వ దృష్టి తగ్గే అవకాశం ఉండటంతో పాటు నేరాల శాతం పెరిగే ప్రమాదం ఉంటుందని తెలిపారు.



అలాంటి ప్రాంతాల్లో అక్షయ విద్యా ఫౌండేషన్ రాత్రి సమయాల్లో కూడా ట్యూషన్లు, స్టడీ అవర్స్ నిర్వహిస్తూ గత 16 సంవత్సరాలుగా నిరంతరం సేవలందించడం ప్రశంసనీయం అని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. వెనుక కూర్చున్నవారు కూడా హెల్మెట్ ధరించాలన్నారు. టూ వీలర్‌పై ప్రయాణించే ప్రతిసారీ హెల్మెట్ ధరించడం భయంతో కాదు, బాధ్యతగా చేయాలని కోరారు. చాలామంది హెల్మెట్ ధరించినప్పటికీ స్ట్రాప్ బకిల్ (బెల్టు) పెట్టుకోకపోవడం వల్ల ప్రమాద సమయంలో అది జారి పోయి రక్షణ కలగడం లేదని వివరించారు. కాబట్టి హెల్మెట్‌తో పాటు స్ట్రాప్ బకిల్ కూడా ఖచ్చితంగా ధరించాలని సూచించారు. విద్యార్థులు కూడా తమ తల్లిదండ్రులకు హెల్మెట్ ధరించే అలవాటు కల్పించాలని కోరుతూ, సమాజానికి గొప్ప సేవ అందిస్తున్న అక్షయ విద్యా ఫౌండేషన్‌ను అభినందించారు.
పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ మాట్లాడుతూ డీజీపీ శివధర్ రెడ్డి మరియు సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అక్షయ విద్యా ఫౌండేషన్‌కు అందిస్తున్న సహకారం అభినందనీయమని తెలిపారు. సమాజంలోని చివరి అంచు వరకు విద్య చేరేలా చేయడానికి అక్షయ ఫౌండేషన్ విశేషంగా కృషి చేస్తోందని, ఈ సేవా కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. అక్షయ ఫౌండేషన్ ద్వారా చదువుకుంటున్న విద్యార్థులు మంచి భవిష్యత్తు సాధించి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. విద్య మన జీవిత స్థితిని పూర్తిగా మార్చగల శక్తి కలిగినదని పేర్కొంటూ, అక్షయ విద్యా ఫౌండేషన్‌లో సీటు పొందడం ఒక గొప్ప అవకాశమని భావించి, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు.
అక్షయ విద్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మరియు ట్రస్టీ జనార్ధన్ మాట్లాడుతూ, ఒక చిన్న సెంటర్‌తో ప్రారంభమైన ఈ సంస్థ ప్రస్తుతం 140 సెంటర్లుగా విస్తరించి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందిస్తున్నదని తెలిపారు. ప్రతి విద్యార్థికి విద్య హక్కు అనే నమ్మకంతో, కెమిస్ట్రీ మరియు ఫిజిక్స్ ల్యాబ్‌లు ఏర్పాటు చేసి, ఆధునిక సాంకేతికతతో బోధన అందిస్తున్నామని చెప్పారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీతో సమన్వయం చేసి విద్యార్థులకు రవాణా సదుపాయాలు కల్పించడం కూడా ఫౌండేషన్ ముఖ్య కార్యక్రమమని పేర్కొన్నారు. ట్యూటర్లను నియమించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తున్నామని తెలిపారు. ఈ అదనపు సదుపాయాలన్నీ పూర్తిగా ఉచితంగా అందిస్తూ, పేద విద్యార్థులకు నాణ్యమైన మార్గదర్శకత్వం ఇవ్వడం సంస్థ లక్ష్యమని చెప్పారు. అక్షయ విద్యా ఫౌండేషన్‌కు సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అండగా నిలుస్తున్నారని, విద్యార్థుల సమస్యల పరిష్కారంలో ఆయన వ్యక్తిగతంగా జోక్యం చేసుకుని సహకరించిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఆకలికి అన్నం, వస్త్రం ఇవ్వడం తాత్కాలిక సహాయం మాత్రమే కానీ, విద్య ఇవ్వడం జీవితాన్ని మార్చగల శక్తి కలిగినదని, ఒక వ్యక్తి చదువుకుంటే మూడు తరాల భవిష్యత్తు మారుతుందనే సంకల్పంతో సంస్థ పనిచేస్తోందని జనార్ధన్ పేర్కొన్నారు. అనంతరం డీజీపీ, విద్యార్థుల ప్రతిభకు గుర్తింపుగా మెడల్స్ అందజేసి చేసి అభినందించారు. తదనంతరం, వారి విజయానికి అండగా నిలిచిన తల్లిదండ్రులను సాలువాలతో సత్కరించారు. SCSC ద్వారా సమాజసేవలో భాగంగా వివిధ సంస్థలు వాహనాలను విరాళంగా అందించాయి. Novotel Hyderabad Convention Centre నుంచి 5 Hero Xoom బైకులు, Exel Rubber (P) Limited నుండి 2 Hero Xoom బైకులు అందించగా, మొత్తం 7 బైకులు, Harsco నుండి 2 Citroen electric cars, Azad Engineering నుండి 1 Citroen electric కారు అందించబడ్డాయి. మొత్తం 10 వాహనాలను బి. శివధర్ రెడ్డి గారి చేతుల మీదుగా అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి, పోలీస్ అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్, సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్, రిటైర్డ్ డీసీపీ మురళీధర్ - AVF సభ్యుడు, AVF చైర్మన్ జె. వివేక్ ఆనంద్, AVF వ్యవస్థాపక మరియు ఉప చైర్మన్ టి. ప్రసాద్, AVF వ్యవస్థాపక మరియు ట్రస్టీ ఎస్. జనార్ధన్, AVF సభ్యురాలు (సంగమిత్రా పాఠశాల) జి. అరణ్యధి, AVF సభ్యుడు (హోండా ప్రైడ్) సురేశ్ రెడ్డి, AVF సభ్యుడు (ఫార్చ్యూన్ మోటర్స్) నీరవ్ మోది, మరియు AVF దాత (NV చారిటబుల్ ట్రస్ట్) CA శ్రీనివాసన్ పాల్గొన్నారు.


# తెలంగాణ హైకోర్టు జోన్-IIకు శంకుస్థాపన

**మొదటి పేజీ తరువాయి**

ఆర్కైవ్స్, నివాస మౌలిక సదుపాయాలు, శిక్షణా సౌకర్యాలు అన్నీ ఒకే ప్రాంగణంలో సమగ్రంగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ ఇక్కడ తన సొంత నిబంధనల ప్రకారం, తన సొంత పరిధిలో పనిచేస్తుంది. మనం సిద్ధాంతం నుండి ఆచరణలోకి మారినప్పుడు సంస్థాగత స్వయం సమృద్ధి ఇలాగే ఉంటుంది," అని ఆయన అన్నారు. ఈ ఆడిటోరియంలో జిల్లా న్యాయవ్యవస్థ కోసం న్యాయ సదస్సు శిక్షణా కార్యక్రమాలు, పౌరుల కోసం న్యాయ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. "నేర్చుకోవడం మానేసిన న్యాయవ్యవస్థ పరిణామం చెందడం కూడా ఆపేస్తుంది. నేను దేశవ్యాప్తంగా దీనిని చూశాను మరియు ఈ సంప్రదాయాన్ని బలంగా, దృఢంగా సమర్థిస్తున్నాను," అని ఆయన అన్నారు. మూడు అంతస్తులలో రూపొందించిన సెంట్రల్ రికార్డ్ రూమ్ కూడా అంతే ముఖ్యమైనదని ఆయన పేర్కొన్నారు. "సంస్థాగత స్మృతి అనేది ఒక విలాసం కాదు. అది న్యాయపరమైన తార్కికతలో స్థిరత్వానికి పునాది. చక్కగా భద్రపరచబడిన మరియు అందుబాటులో ఉన్న పూర్వ తీర్పులు, ఆ తర్వాత వచ్చే ప్రతి తీర్పును బలోపేతం చేస్తాయి. దీనికి తగినంత ప్రాధాన్యత, ప్రాముఖ్యత ఇవ్వడం చూసి నేను సంతోషిస్తున్నాను," అని ఆయన అన్నారు."ఆ చిత్తశుద్ధి, గంభీరత ప్రణాళికలోని మరో అంశంలో కూడా కనిపిస్తున్నాయి. సుస్థిరమైన మౌలిక సదుపాయాలను మొదటి నుంచే డిజైన్‌లో పొందుపరిచారు. తరతరాల న్యాయమూర్తులకు, వ్యాజ్యదారులకు సేవలందించే ప్రాంగణం, అది ఉన్న భూమిని గౌరవించాలి," అని సీజేఐ అన్నారు. కొత్త భవనం కోసం 100 ఎకరాలు కేటాయించడమే కాకుండా, ఈ ప్రాజెక్టుకు రూ. 2,500 కోట్లకు పైగా మంజూరు చేసినందుకు ఆయన తెలంగాణ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. రాబోయే 100 ఏళ్ల పాటు సేవలందించేలా రూపొందించబడిన ఈ కొత్త హైకోర్టు ప్రాంగణం రెండేళ్లలో పూర్తవుతుంది. 2024లో శంకుస్థాపన జరిగిన జోన్I పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, జోన్ II ఒక న్యాయస్థానం అంత ముఖ్యమైనదిగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ తెలంగాణ గడ్డపై న్యాయ స్ఫూర్తి విరాజిల్లాలని, అన్ని వర్గాల ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే 'న్యాయ దేవాలయం'గా కొత్త హైకోర్టు నిలుస్తుందని అన్నారు. సామాన్య పౌరుడికి కోర్టు చివరి ఆశ్రయమని, అలాంటి పవిత్ర ప్రాంగణాన్ని నిర్మించే అవకాశం తమ ప్రభుత్వానికి దక్కడం చరిత్రాత్మకమని అభిప్రాయపడ్డారు. రాబోయే వంద ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, శాసన, కార్యనిర్వాహక, న్యాయ వ్యవస్థల మధ్య పరస్పర గౌరవమే లక్ష్యంగా ఈ భారీ నిర్మాణాన్ని చేపట్టినట్లు ప్రకటించారు. తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తీసుకున్న కీలక నిర్ణయాల్లో భాగంగా 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టును చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే జోన్I పనులు శరవేగంగా సాగుతున్నాయని, నేడు శంకుస్థాపన చేసిన జోన్II నివాస సముదాయాలను కూడా డిసెంబర్ 2027 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. దేశంలోనే అత్యంత ఆధునిక ప్రమాణాలతో రూపుదిద్దుకుంటున్న ఈ సముదాయం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా మరో 49 కోర్టుల నిర్మాణ పనులు కూడా కొనసాగుతున్నాయని వెల్లడించారు. న్యాయవ్యవస్థ ఇచ్చే తీర్పులకే కాకుండా వారి అమూల్యమైన అభిప్రాయాలకు కూడా తమ ప్రభుత్వం అత్యున్నత విలువ ఇస్తుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. హైదరాబాద్ నగర కీర్తి కిరీటంలో మరో మణిహారంగా నిలిచే ఈ అద్భుత కట్టడం, భవిష్యత్ తరాలకు న్యాయ విజ్ఞాన కేంద్రంగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం భవనాల నిర్మాణం మాత్రమే కాకుండా, ప్రజలందరికీ త్వరితగతిన న్యాయం అందించే స్ఫూర్తిని బలోపేతం చేయడమే తమ ప్రధాన ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రెటరీ వికాస్ రాజ్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ జి కర్ణన్, జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఆర్డీవో రాజేంద్రనగర్ వెంకట్ రెడ్డి తహసిల్దార్ రాములు న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు

## సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన బాబూ జగ్జీవన్ రామ్

కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05:
భారత రాజకీయ చరిత్రలో సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన మహోన్నత నాయకుడు, దళిత జాతి రత్నం బాబూ జగ్జీవన్ రామ్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా కొనసాగిన బాబూ జగ్జీవన్ రామ్ దేశ సేవే పరమ ధర్మంగా భావించి ఆచరించి చూపారని తెలిపారు. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం రోజున ఉదయం కరీంనగర్ లోని మంచిర్యాల చౌరస్తా వద్దనున్న ఆయన విగ్రహానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. "చిన్నప్పటి నుండి కుల వివక్షను ఎదుర్కొని పోరాడిన నాయకుడు జగ్జీవన్ రాం. అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని చివరిదాకా అంకితం చేసిన నాయకుడు.



1.కష్టాలను జయించి ఎదగాలి. 2.సమాజంలోని బలహీన వర్గాల కోసం నిలబడాలి. 3.దేశ సేవే మన పరమ ధర్మం అనే మూడు నినాదాలను పుణికి పుచ్చుకుని జీవితాంతం వాటి కోసం పాటుపడిన నాయకుడు జగ్జీవన్ రామ్" అని పేర్కొన్నారు. స్వతంత్ర భారతదేశంలో తొలి ఎన్నికలు జరిగిన 1952 నుంచి ఆయన చనిపోయే 1986 వరకూ పార్లమెంట్ సభ్యుడిగా కొనసాగిన జగ్జీవన్ రామ్ కేంద్రంలో 29 ఏళ్లపాటు మంత్రిగా సేవలందించారని గుర్తు చేసుకున్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ గాంధీ వెన్నంటి నడిచిన జగ్జీవన్ రామ్ భారత రాజకీయ, సామాజిక రంగాల్లో అజాత శత్రువుగా నిలిచారని తెలిపారు. జగ్జీవన్‌రామ్ అనుసరించిన ఆదర్శాలు.. చూపిన సంస్కరణ మార్గాలనూ నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

మేయర్ క్యాంపు కార్యాలయ ప్రారంభం

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈరోజు మధ్యాహ్నం కరీంనగర్ లోని తీగలగుట్టపల్లిలో మేయర్ కొలగాని శ్రీనివాస్ ఏర్పాటు చేసిన మేయర్ క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు, నాయకులు కేంద్ర మంత్రిని గజమాలతో సత్కరించారు. క్యాంపు కార్యాలయ ప్రారంభోత్సవం సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, డిప్యూటీ మేయర్ సునీల్ రావుతోపాటు బీజేపీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు.

## బాబు జగజ్జీవన్ రామ్ ఆశయాలను సాధిద్దాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కొల్లాపూర్, వెలుతురు ఏప్రిల్ 5:
నవ భారత నిర్మాత, సామాజిక న్యాయ పోరాట యోధుడు బాబు జగజ్జీవన్ రామ్ ఆశయ సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. జగజ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని ఆదివారం కొల్లాపూర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని, బాబూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జగజ్జీవన్ రామ్ కేవలం ఒక వర్గానికో, కులానికో పరిమితమైన నేత కాదని, దేశం గర్వించదగ్గ గొప్ప రాజనీతిజ్ఞుడని కొనియాడారు. "సమానత్వం లేని స్వేచ్ఛ అర్థరహితం" అని నమ్మిన బాబూజీ, అంటరానితనం మరియు కుల వివక్షపై అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని అందించడంలో ఆయన పాత్ర చిరస్మరణీయమని కొనియాడారు. దేశాభివృద్ధిలో బాబూజీ పోషించిన కీలక పాత్రను మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా దేశంలో 'హరిత విప్లవం' విజయవంతం కావడానికి, ఆహార ధాన్యాల కొరత తీర్చి దేశం స్వయం సమృద్ధి సాధించడానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. అలాగే, 1971 భారత్‌పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా ఆయన ప్రదర్శించిన వ్యూహచతురతను గుర్తు చేశారు. కార్మికుల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన కనీస వేతనాలు, పీఎఫ్, బోనస్ చట్టాలు నేటికీ కోట్లాది మందికి రక్షణ కవచాలుగా ఉన్నాయని తెలిపారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం ఒక ఎత్తయితే, మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రైవేట్ రంగంలో వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడం మరో ఎత్తు అని మంత్రి పేర్కొన్నారు. అణగారిన వర్గాల యువత ఉన్నత చదువులుచదవడమే కాకుండా, కార్పొరేట్ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. బాబూజీ క్రమశిక్షణ, దేశభక్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని, స్వేచ్ఛా సమానత్వాలు వెల్లివిరిసే సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు.

# దేశ నిర్మాణమే బిజెపి లక్ష్యం

దేశ రాజకీయాలలో రెండు వేల పైచిలుకు పార్టీలు ఉన్నప్పటికీ భారతీయ జనతా పార్టీ అన్నిటికన్నా విలక్షణమైనది విభిన్నమైనటువంటిది అని చెప్పక తప్పదు. సమకాలిన రాజకీయాలలో స్వదేశీ సిద్ధాంతాల పునాదులతో దేశభక్తి కలిగిన నిబద్ధత కలిగిన కార్యకర్తల నిర్మాణంతో యావత్ సమాజ అభివృద్ధి కోసం కృషి చేస్తూ దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్న పార్టీ భారతీయ జనతా పార్టీ. నేడు బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొన్ని విషయాలు మీ ముందు ఉంచదలిచాను.

స్వాతంత్రానంతరం స్వదేశీ ఆలోచనలతో జాతీయ భావాలతో ప్రజల్ని ఏకతాటిపై నడుపుతూ వెయ్యి సంవత్సరాల బానిస బ్రతుకు కష్టాలని కడతేర్చి అంతకు మునుపు ఉన్న సుసంపన్న సమృద్ధ భారతావని పునర్ నిర్మించడానికి ఏర్పడిన పార్టీ భారతీయ జన సంఘ్. 1975 లో దేశంలో ఇందిరా గాంధీ గారు ఎమర్జెన్సీని విధించి ప్రజలను చిత్రహింసలకి గురి చేస్తుంటే ఆ దాస్టికాలపై పోరాడిన జన సంఘ్, 1977లో జరిగిన ఎన్నికల్లో దేశం కోసం ఇందిరాగాంధీ గారి ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని తమ పార్టీని సైతం రద్దు చేసుకుని జనతా పార్టీతో విలీనమయి మొరార్జీ దేశాయ్ గారి నేతృత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఆ ప్రభుత్వం ఎంతో కాలం నిలపడక కూలిపోయిన తదనంతరం జన సంఘ్ ఏర్పాటుచేసిన ప్రముఖులు అటల్ బిహారీ వాజ్పేయి గారు, ఎల్ కె అద్వానీ గారు వంటి ప్రముఖులు భారతీయ జనతా పార్టీని ఏప్రిల్ 6 1980లో ప్రారంభించారు.

భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం "ఏకాత్మ మానవ దర్శనం", దీన్ని ప్రవచించింది మా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ. భారతదేశం తన పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలంటే ఉత్తమమైన సమాజ నిర్మాణం చేయక తప్పదు... ఆ లక్ష్యాలని సాధించాలంటే ఉత్తమ వ్యక్తుల నిర్మాణం తప్పదు. ఉత్తమ వ్యక్తుల నిర్మాణం జరగాలి తద్వారా ఉత్తమ కుటుంబాల నిర్మాణం జరగాలి తద్వారా ఉత్తమ సమాజం నిర్మాణం తద్వారా ఉత్తమ దేశ నిర్మాణం జరుగుతుంది. ఉత్తమ వ్యక్తి నిర్మాణం అంటే మనిషిని ఒక వస్తువుగా కాక ధర్మార్థ కామ మోక్షాలను జయించే పరిపూర్ణమైన వ్యక్తిగా తీర్చిదిద్దాలి. మనిషికి భౌతిక అవసరాలే కాదు ఆధ్యాత్మిక అవసరాలు తిరినప్పుడే అతను పరిపూర్ణమైన సంతోషకరమైన వ్యక్తిగా కాగలడు అప్పుడే తన ద్వారా కుటుంబం సమాజం దేశం పరిపూర్ణత సాధిస్తుంది అన్నది బిజెపి ఏకాత్మ మానవ దర్శనం యొక్క ముఖ్య ఉద్దేశం.

భారతదేశం తన పునర్ వైభవాన్ని సాధించటానికి మరో ముఖ్య మార్గం "అంత్యోదయ" అని పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రవచించారు. ప్రభుత్వం యొక్క పథకాలు ఆలోచన ఎప్పుడూ సమాజంలో అట్టడుగున ఉన్న పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అభివృద్ధి కోసం రూపొందించి వారికి గౌరవంగా అన్ని అవకాశాలు కల్పించి వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచి వారిని ప్రజాస్వామ్య ప్రక్రియలు భాగం చేయటం ప్రజాస్వామ్య ఫలాలని వారికి అందించటం అన్నదే అంత్యోదయ విధానం.

బిజెపి సిద్ధాంతాలను ప్రధాని నరేంద్ర మోడీ గారి నేతృత్వంలో గడిచిన 12 సంవత్సరాలుగా అనేక పథకాలు, ప్రణాళికలు, కార్యక్రమాల రూపంలో తూచా తప్పకుండా అమలు చేస్తూ పేదల్ని బలోపేతం చేస్తూ పేదరికాన్ని తగ్గిస్తూ ముందుకు సాగటం మనం చూస్తున్నాం. ఈ దేశాన్ని 60 సంవత్సరాలు పైచిలుకు పరిపాలించిన పార్టీ అనేక పథకాలు ప్రకటించినప్పటికీ అవి ప్రకటనలు మాత్రమే పరిమితం అయ్యాయి కానీ ఆచరణలో అంతంత మాత్రమే అని చెప్పక తప్పదు. ఢిల్లీ నుండి 100 రూపాయలు పంపితే అది క్షేత్ర స్థాయిలో పది రూపాయలు కూడా చేరటం లేదని ఆ నేతలు అంటే ప్రధాని మోడీ గారి నేతృత్వంలో వందకి వంద ప్రజలకి చేరటం నాయకుడి పరిపాలన దక్షితకి సిద్ధాంతాల పునాదికి ప్రతీక.

2014 మునుపు దేశంలో కోట్లాదిమంది బ్యాంక్ వ్యవస్థలకి దూరంగా ఉండేవారు, బ్యాంకు ఖాతా తెరవాలి అంటే అదొక యుద్ధ ప్రయాస. అలాంటిది ప్రధాని మోడీ గారు జీరో బ్యాలెన్స్ "జన్ ధన్" ఖాతాలు ఉచితంగా తెరిపించి పేదలని బ్యాంకింగ్ రంగానికి దగ్గర చేస్తే నేడు 55 కోట్ల పైచిలుకు జన్ ధన్ ఖాతాలు ఉంటే దానిలో పేదలు లక్షల కోట్లు డబ్బులు దాచుకున్నారు. వారికి ముద్ర రుణాలు ఎటువంటి పూచీకత్తు లేకుండా వారి చిన్నచిన్న వ్యాపారాలకి సహకరిస్తూ ప్రోత్సహిస్తున్నారు. పేదల జీవిత భద్రత కోసం ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా పథకాలు, తోపుడు బళ్ళు వ్యాపారస్తులకు స్వనిధి పథకం ద్వారా ఏ పూచీకత్తు లేని రుణాలు, ప్రపంచంలో అతిపెద్ద ఉచిత ఆరోగ్య భద్రత పథకం ఆయుష్మాన్ భారత్, పేదల ఇళ్ల నిర్మాణం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన, ప్రతి ఇంటికి ఉచితంగా కులాయి కనెక్షన్ ఇచ్చే జల్ జీవన్ మిషన్, ఉచిత గ్యాస్ కనెక్షన్ పథకం ఉజ్వల పథకం, తక్కువ ధరకి ఎల్ఈడి బల్బులు అందించే ఉజాలా పథకం, కరెంటు లేని మూడు కోట్ల ఇళ్ళకి ఉచితంగా కరెంట్ కనెక్షన్ ఇచ్చే సౌభాగ్య యోజన పథకం, రోడ్లు లేని గ్రామాలకు ప్రధాని మంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా రోడ్లు, మహిళా సాధికారిక కోసం డ్వాక్రా సంఘాలు వాటికి రుణాలు, యువత శిక్షణ కోసం కౌశల్ వికాస్ యోజన పథకం, సన్న చిన్న కారు రైతుల సంక్షేమం కోసం వారికి నేరుగా సంవత్సరానికి 6000 రూపాయలు ఆర్థిక సహాయం అందించే పీఎం కిసాన్ పథకం, రైతులకి భారత్ ఎరువుల ద్వారా తక్కువ ధరకే ఎరువులు అందించడం, కిసాన్ క్రెడిట్ కార్డ్ ద్వారా రైతులకు తక్కువ వడ్డీకే రుణాలు అందించడం ఇలా అనేక పథకాలు పేదల అభ్యున్నతి కోసం కుల మత ప్రాంత వివక్ష లేకుండా ప్రతి పేదవాడికి అందించిన ఘనత ప్రధాని మోడీ గారిది అందుకే గడచిన 12 ఏళ్ల కృషి కారణంగా ఇప్పటికీ 25 కోట్ల మంది ప్రజలు కటిక పేదరికం నుంచి బయటపడ్డారని అనేక అంతర్జాతీయ సర్వేలు కూడా వెల్లడిస్తున్నాయి. 2014లో భారతదేశం ప్రపంచంలో ఐదు బలహీనమైనటువంటి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేది అలాంటిది ఈరోజు భారతదేశం ప్రపంచంలో నాలుగవ పరిపుష్టమైన ఆర్థిక వ్యవస్థగా అవతరించింది అంటే ప్రధాని మోడీ గారు గత 12 ఏళ్లుగా అమలు చేస్తున్న పథకాలు బలవంతంగా ప్రజలకి చేరుతున్నాయి అని చెప్పవలసిన ఆవశ్యకత ఉంది అలాగే బిజెపి సిద్ధాంతం అంత్యోదయని మెచ్చుకోవలసిన అవసరం ఉంది.


చాలా రాజకీయ పార్టీలకి ప్రభుత్వం ఏర్పాటు అంటే ఒక అధికారం కోసం అవినీతి సొమ్ము కోసం ఆదిపత్య ఊరు కోసం కానీ భారతీయ జనతా పార్టీకి మాత్రం ప్రభుత్వ ఏర్పాటు అంటే ప్రజల సేవ కోసం, వారి అభివృద్ధి కోసం, దేశ నిర్మాణం కోసం 2047 కల్లా భారతదేశాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దాలని వికసిత్ భారత సంకల్ప యాత్రతో లక్ష్యంతో మనమంతా ప్రధాని మోడీ గారి నేతృత్వంలో సాగాలని భారతదేశ పునర్నిర్మాణ ఈ మహా యాత్రలో అందరూ భాగం కావాలని బిజెపితో కలిసి రావాలని నేడు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.



పెద్దిరెడ్డి రవికిరణ్,
బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి,
ఆంధ్ర ప్రదేశ్

# డబ్బు లేనివాడికి ఈ సమాజంలో చోటుందా?

డబ్బు ఉన్నవాడికి దేవుడు కూడా దాసుడు, డబ్బు లేనివాడికి తన కూతురు కూడా శత్రువు ఈ సామెత మనం అందరం విన్నాం, కానీ నిజంగా అర్థం చేసుకున్నామా? ఈ ప్రశ్న మీకు అసౌకర్యంగా అనిపించవచ్చు, కానీ మీరు చదువుతూ వెళ్ళేకొద్దీ మీ కళ్ళు తెరుచుకుంటాయి. ఈ రోజు నేను మీకు చెప్పబోయేది మీరు ఎక్కడా వినని, కానీ ప్రతిరోజూ అనుభవిస్తున్న భయంకర సత్యం. మన చుట్టూ ఉన్న ప్రపంచం నిత్యం ఒక ముసుగు వేసుకుని తిరుగుతుంటుంది. ఆ ముసుగు పేరు మానవత్వం. కానీ ఆ ముసుగు వెనుక ఉన్న అసలు రూపం డబ్బు . ఈ వ్యాసం ద్వారా మనం ఆ చేదు నిజాలను, సమాజంలోని ద్వంద్వ ప్రమాణాలను లోతుగా విశ్లేషిద్దాం.హైదరాబాద్‌లోని ఒక పేరున్న ఆసుపత్రిలో గత నెల జరిగిన సంఘటన. రాంబాబు అనే 55 ఏళ్ల మధ్య తరగతి వ్యక్తికి హఠాత్తుగా గుండెపోటు వచ్చింది. అతని కుమారుడు కంగారుగా అతన్ని ఆసుపత్రికి తీసుకెళ్లాడు. డాక్టర్లు పరీక్షించి చెప్పారు వెంటనే యాంజియోప్లాస్టి చేయాలి, సమయం లేదు, ఖర్చు 3 లక్షలు అవుతుంది. ఆ కుమారుడు వణుకుతున్న చేతులతో చెప్పాడు డాక్టర్ గారు, మా దగ్గర ఇప్పుడు 50 వేలే ఉన్నాయి, రేపు పొద్దున్నే మిగతా డబ్బులు సర్దుబాటు చేసి కట్టేస్తాను, దయచేసి ట్రీట్‌మెంట్ మొదలుపెట్టండి. డాక్టర్ల సమాధానం సూటిగా, స్పష్టంగా ఉంది అలాగైతే ప్రభుత్వ వార్డులో చేర్పించుకోండి, అక్కడ వెయిటింగ్ లిస్ట్ ఉంటుంది. అదే సమయంలో, పక్కనే మరొక గదిలో ఒక ప్రముఖ వ్యాపారి కొడుకుకు చిన్న ఛాతి నొప్పి. వెంటనే అతనికి స్పెషల్ కేర్, బెస్ట్ డాక్టర్ల టీమ్, అతని కుటుంబానికి ఫైవ్ స్టార్ హోటల్ రేంజ్‌లో ఏసీ రూమ్, మధ్య మధ్యలో ఫ్రీగా కాఫీ సేవలు. ఎందుకు ఈ తేడా? కేవలం ఆ వ్యాపారి దగ్గర డబ్బు ఉంది కాబట్టి. రాంబాబు సరైన వైద్యం అందక మూడు రోజుల తర్వాత మరణించాడు. వ్యాపారి కొడుకు చిన్న చికిత్స తర్వాత రెండు రోజుల్లోనే డిస్చార్జ్ అయ్యాడు.ఇది ఏదో సినిమాలో సీన్ కాదు మన కళ్ల ముందు జరుగుతున్న పచ్చి నిజం. ఇక్కడ ప్రాణానికి విలువ లేదు, ప్రాణం పోయే గడియల్లో కట్టే నోట్ల కట్టలకు మాత్రమే విలువ ఉంది. మానవత్వం అనేది కేవలం పుస్తకాల్లో రాసుకునే పదం మాత్రమే అని ఇలాంటి సంఘటనలు నిరూపిస్తున్నాయి. మరొక ఉదాహరణ చూద్దాం. బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న రాజేష్‌ను తీసుకోండి. చదువు చక్కగా చదువుకున్నాడు, పెద్దలను గౌరవిస్తాడు, అలవాట్లు చాలా బాగుంటాయి. కానీ అతని జీతం నెలకు 40 వేలు మాత్రమే. అతని ఇంటికి పెళ్లి సంబంధాలు వస్తున్నాయి, కానీ ఒక్కటి కూడా కుదరడం లేదు. కారణం ఏమిటో తెలుసా? అబ్బాయి మంచోడే కానీ, జీతం తక్కువ. ఈ రోజుల్లో 40 వేలతో కుటుంబానికి ఫినాన్షియల్ సెక్యూరిటీ ఎలా ఇస్తాడు? అని అమ్మాయి తరపు వారు తిరస్కరిస్తున్నారు.అదే సమయంలో రవి అనే వ్యక్తిని చూడండి. చదువు అంతగా లేదు, బాధ్యతారాహిత్యంగా తిరుగుతుంటాడు, ప్రవర్తన కూడా సగటు కంటే తక్కువ. కానీ అతని తండ్రి నుండి అతనికి 2 కోట్ల ఆస్తులు, వందల ఎకరాల పొలాలు వస్తాయి. అతని కోసం పెళ్లికూతుళ్ల తల్లిదండ్రులు క్యూ కడుతున్నారు. రాజేష్ యొక్క నిజాయితీకి, కష్టపడే తత్వానికి ఇక్కడ విలువ లేదు. రవి దగ్గర ఉన్న ఆస్తికి మాత్రమే విలువ ఉంది.మీకు ఇది చదువుతుంటే బాధగా అనిపిస్తుందా? అసలు నిజం ఇంకా ఉంది. ఈ సమాజం గుణవంతుడు కంటే ధనవంతుడు దొరికితేనే తమ కూతురు సుఖపడుతుందని నమ్ముతోంది. ఇది ఒక రకమైన వ్యాపార ఒప్పందంగా మారిపోయింది. విజయవాడలో ఒకప్పుడు ఓ వెలుగు వెలిగిన బిజినెస్‌మ్యాన్ రమేష్ కథ వినండి. అతను సంపాదిస్తున్నప్పుడు అతని చుట్టూ ఎప్పుడూ కనీసం 50 మంది స్నేహితులు ఉండేవారు. రోజుకో పార్టీ, వీకెండ్ వస్తే పెద్ద గ్యాదరింగ్. అందరూ నువ్వు మా ప్రాణం రమేష్ అని పొగిడేవారు. కానీ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు. ఒక పెద్ద బిజినెస్ డీల్ విఫలమైంది, అప్పులు పెరిగాయి, చివరకు దివాలా తీశాడు.ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, అతను కష్టాల్లో పడగానే ఆ 50 మంది స్నేహితులు మంచులా కరిగిపోయారు. రమేష్ సాయం కోసం ఫోన్ చేస్తే ఎవరూ ఎత్తరు. పొరపాటున ఇంటికి వెళ్తే అతను ఇంట్లో లేడు అని పనివాళ్ళతో చెప్పిస్తారు. డబ్బు ఉన్నప్పుడు వాలిపోయే స్నేహితులు, డబ్బు పోయినప్పుడు కనీసం ముఖం కూడా చూపించరు. మన స్నేహం అనేది మన వ్యక్తిత్వం మీద ఆధారపడి లేదు, మన జేబులో ఉన్న పర్స్ మందం మీద ఆధారపడి ఉంది.ఇది అన్నిటికంటే అత్యంత బాధాకరమైన సత్యం మన రక్త సంబంధీకులు కూడా మనల్ని డబ్బుతోనే కొలుస్తారు. గుంటూరులో ఒక ఉమ్మడి కుటుంబం ఉండేది. ఇద్దరు సోదరులు మొదటివాడు సక్సెస్‌ఫుల్ డాక్టర్, రెండోవాడు సాదాసీదా గవర్నమెంట్ టీచర్. తల్లిదండ్రులు వృద్ధాప్యంలోకి వెళ్లారు, వారికి అనారోగ్య సమస్యలు మొదలయ్యాయి. డాక్టర్ కొడుకు పెద్ద ఇల్లు కట్టాడు, ఖరీదైన కారులో తిరుగుతాడు. కానీ తల్లిదండ్రులను పలకరించడానికి కూడా అతనికి




సమయం ఉండదు. టీచర్ కొడుకు చిన్న ఇంట్లోనే ఉంటాడు, కానీ ప్రతిరోజూ తల్లిదండ్రులకు స్నానం చేయించి, మందులు వేసి, వారికి కావలసినవన్నీ దగ్గరుండి చూసుకుంటాడు. కానీ బంధువుల ఫంక్షన్లకు వెళ్ళినప్పుడు అందరూ డాక్టర్ కొడుకు చుట్టూనే తిరుగుతారు. నీ కొడుకు గొప్పవాడయ్యా అని అతన్నే పొగుడుతారు. టీచర్ కొడుకు పడుతున్న కష్టం ఎవరికీ కనపడదు, ఎందుకంటే అతను తక్కువ సంపాదిస్తున్నాడు. తల్లిదండ్రుల పట్ల చూపించే ప్రేమ కంటే, సమాజానికి చూపే ఆడంబరమే గొప్పదిగా గుర్తింపు పొందుతోంది

మనం ఒక మెటీరియలిస్టిక్ ప్రపంచంలో జీవిస్తున్నాం. సమాజం డబ్బును విజయానికి, తెలివికి, సామర్థ్యానికి ఏకైక ప్రమాణంగా మార్చేసింది. మీరు ఎంత గొప్ప మేధావి అయినా, ఎంత నైతిక విలువలు కలిగిన వారైనా మీ బ్యాంక్ బ్యాలెన్స్ తక్కువైతే మిమ్మల్ని ఒక విఫలమైన వ్యక్తి (Failure) అని ముద్ర వేస్తారు. ఈ గుర్తింపు కోసం పాకులాడుతూ మనుషులు తమ సహజత్వాన్ని కోల్పోతున్నారు. మీరు అనుకోవచ్చు నేను ఇలాంటి వాడిని కాదు, ఇది ఎవరో చేస్తున్న తప్పు అని. కానీ నిజం ఏమిటంటే, మీరు కూడా తెలియకుండానే ఈ వ్యవస్థలో భాగస్వామ్యం వహిస్తున్నారు. ఒక్కసారి మీ మనసును ప్రశ్నించుకోండి,ఒక వ్యక్తి ఖరీదైన కారులో వచ్చి దిగినప్పుడు మీరు ఇచ్చే గౌరవం, ఒక ఆటోలో వచ్చిన వ్యక్తికి ఇస్తారా?మీ ఇంట్లో ఏదైనా ఫంక్షన్ అయితే, ధనవంతులైన చుట్టాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారా లేదా?మీ పిల్లల కోసం సంబంధం వెతుకుతున్నప్పుడు, అబ్బాయి స్వభావం కంటే ముందు అతని ప్యాకేజీ గురించి అడగడం లేదా ?మనందరం ఈ వ్యవస్థలో బాధితులమే, అలాగే నేరస్థులమే. మనం ఎవరినైతే విమర్శిస్తున్నామో, మళ్ళీ అదే పనిని మనం కూడా చేస్తున్నాం.

ఖచ్చితంగా మారదు అని మీరు అనుకోవచ్చు. కానీ ఈ ప్రపంచంలో ఇంకా అక్కడక్కడా మానవత్వం బతికే ఉంది. చెన్నైలో సుధాకర్ అనే ఒక సామాన్య ఎన్‌జీవో వర్కర్ ఉన్నాడు. అతని జీతం కేవలం 15 వేల రూపాయలు. కానీ అతను గత పదేళ్లుగా తన జీతంలో సగానికి పైగా ఖర్చు చేస్తూ 500 మంది అనాథ పిల్లలకు చదువు చెప్పించాడు. ఈ రోజు ఆ 500 మంది వివిధ రంగాల్లో స్థిరపడ్డారు. వారందరూ సుధాకర్‌ను ఒక దేవుడిలా చూస్తారు. ఇక్కడ సుధాకర్ దగ్గర డబ్బు లేదు, కానీ అతను సృష్టించిన విలువ కొన్ని కోట్ల రూపాయల కంటే ఎక్కువ.డబ్బు లేనివాడికి సమాజంలో విలువ లేదు ఇది కఠినమైన నిజం. కానీ మీరు అర్థం చేసుకోవాల్సిన ఇంకో గొప్ప నిజం ఉంది: డబ్బు లేకపోయినా, మీరు మీకు విలువ ఇచ్చుకోవాలి. సమాజం మిమ్మల్ని ఎలా చూస్తుందో అది మీ చేతుల్లో లేదు. మీరు పాత బట్టలు వేసుకున్నారని ఎవరో హేళన చేస్తే, అది వారి సంస్కార లోపం. కానీ మీరు దానికి కుంగిపోతే, అది మీ బలహీనత.రాంబాబు చనిపోయినా, అతని కొడుకు ఆ కసితో చదివి డాక్టర్ అయ్యాడు. ఇప్పుడు పేదలకు ఉచితంగా సేవ చేస్తూ తండ్రి ఆత్మకు శాంతి చేకూరుస్తున్నాడు. రాజేష్ పెళ్లి సంబంధాలు రాకపోయినా బాధపడలేదు. తన స్కిల్స్ పెంచుకుని సొంతంగా ఒక స్టార్టప్ కంపెనీ పెట్టాడు. ఇప్పుడు అతన్ని వద్దన్న వారే వెతుక్కుంటూ వస్తున్నారు. రమేష్ అప్పుల్లో ఉన్నప్పుడు దూరమైన స్నేహితులను చూసి పాఠం నేర్చుకున్నాడు. ఇప్పుడు మళ్ళీ కష్టపడి పైకి వచ్చి, తన కష్టసుఖాల్లో తోడుండే నిజమైన మిత్రులను సంపాదించుకున్నాడు.

డబ్బు సంపాదించడం ఏమాత్రం తప్పు కాదు. ఈ ప్రపంచంలో గౌరవంగా బతకాలంటే డబ్బు కచ్చితంగా అవసరం. కానీ డబ్బు సంపాదించే క్రమంలో మీ ఆత్మగౌరవాన్ని, మీ వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టకండి. సమాజం మిమ్మల్ని మీ బ్యాంక్ బ్యాలెన్స్‌తో కొలవనివ్వండి, అది వారి అజ్ఞానం. కానీ మీరు మాత్రం మిమ్మల్ని మీ నైతికతతో, మీ కష్టపడే తత్వంతో, మీ మంచితనంతో కొలుచుకోండి.డబ్బు అనేది కేవలం ఒక సాధనం మాత్రమే, అది మీ జీవితానికి గమ్యం కాకూడదు. మీరు సంపాదించే డబ్బు మీ స్థాయిని పెంచవచ్చు, కానీ మీ సంస్కారాన్ని కాదు.ఈ సుదీర్ఘ చర్చ తర్వాత మీ ముందు రెండు మార్గాలు ఉన్నాయి. సమాజం ఇంతే, మనం ఏమీ చేయలేం అని నిరాశతో రాజీపడటం. నేను డబ్బు సంపాదిస్తాను, నా కుటుంబాన్ని ఉన్నత స్థితిలో ఉంచుతాను. కానీ మనుషులను వారి డబ్బుతో కాకుండా వారి వ్యక్తిత్వంతో గౌరవిస్తాను అని నిర్ణయించుకోవడం.మీరు ఏ మార్గాన్ని ఎంచుకుంటారో అది మీ భవిష్యత్తును నిర్ణయిస్తుంది. గుర్తుంచుకోండి, డబ్బు లేనివాడికి ఈ లోకం విలువ ఇవ్వకపోవచ్చు, కానీ తన మీద తనకు నమ్మకం ఉన్నవాడిని ఈ లోకం ఎప్పటికీ ఓడించలేదు. ఆత్మవిశ్వాసం ఉన్న వ్యక్తి దగ్గరకు సంపద ఏదో ఒక రోజు నడుచుకుంటూ వస్తుంది, కానీ కేవలం సంపద ఉన్న వ్యక్తి దగ్గరకు గౌరవం ఎప్పటికీ రాదు.చివరిగా డబ్బు లేనివాడికి సమాజంలో విలువ లేదు ఇది ఒక చేదు నిజం. కానీ డబ్బు లేకపోయినా తన విలువను తాను కాపాడుకోగలిగిన వ్యక్తి ఎప్పటికీ విజేతే ఇది పరమ సత్యం. మీరు ఏ నిజాన్ని నమ్ముతారో మీరే తేల్చుకోండి!



డా .సూర్యదేవర రామకృష్ణ ,
9490754169

## సమాజంలో సమానత్వం కోసం
# జగ్జీవన్ రామ్ మార్గమే ఆదర్శం..

- బీఆర్ఎస్ సీనియర్ నేత రజిత రెడ్డి..

హబ్సిగూడ, ఏప్రిల్ 5 (వెలుతురు);



“సామాజిక న్యాయం, సమానత్వం సాధనలో బాబు జగ్జీవన్ రామ్ చూపిన మార్గం నేటికీ ప్రతి ఒక్కరికీ ఆదర్శం” అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రజిత రెడ్డి అన్నారు.

ఈ మేరకు బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హబ్సిగూడ చౌరస్తాలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మహనీయునికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరంలోనూ, అనంతరం దేశ నిర్మాణంలోనూ ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. రైతు సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని రజిత రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- యువతకు ఆదర్శంగా నిలవాలి

శంకర్‌పల్లి, వెలుతురు ఏప్రిల్ 5:



బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీ బద్దం శశిధర్ రెడ్డి జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడిన శశిధర్ రెడ్డి జగ్జీవన్ రామ్ అంటరాని వర్గాల సమానత్వం కోసం అంకితభావంతో పనిచేసిన మహనీయుడు అని పేర్కొన్నారు. ఆయన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ వంటి సంస్థల స్థాపనలో కీలక పాత్ర పోషించి, స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘ సంస్కర్తగా, రాజకీయవేత్తగా విశేష కృషి చేశారని అన్నారు. భారత మాజీ ఉపప్రధానిగా దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, నేటి యువత ఆయనను ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఆర్. మహేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, న్యాయవాది ఉపేందర్ రెడ్డి, డీలర్ వెంకటయ్యతో పాటు పలువురు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కష్టాలపై విజయానికి ప్రతీక ఈస్టర్

మౌలాలి, ఏప్రిల్ 05 వెలుతురు:

“ఏ కష్టమూ శాశ్వతం కాదు, ఏ అన్యాయమూ చివరికి గెలవదు” అనే సందేశాన్ని ప్రపంచానికి తెలియజేసే పవిత్రమైన పండుగ ఈస్టర్ అని ప్రముఖులు పేర్కొన్నారు.సాయినాథ్‌పురంలోని బెతల్ గోస్పెల్ చర్చ్‌లో ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమంలో క్రీస్తు పునరుత్థాన మహిమను విశ్వాసులకు వివరిస్తూ, ఆయన జీవితం మనిషికి ఆశ, నమ్మకం, ధైర్యం అనే విలువలను అందిస్తుందని పాస్టర్లు సందేశమిచ్చారు. ఈస్టర్ పండుగ మనిషి జీవితంలో కొత్త ఆశలు, ఆనందాలు నింపే పర్వదినమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 186 డివిజన్ మౌలాలి అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో ప్రేమ, శాంతి, సహనం పెంపొందించేందుకు ఈస్టర్ వంటి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.



## బషీర్బాగ్ చౌరస్తాలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ కు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన బి. వెంకటేష్

బషీర్ బాగ్ వెలుతురు 5 ఏప్రిల్ :

అనగారిన వర్గాల హక్కుల కోసం అంటరాని తనం నిర్మలన కోసం అయన జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని అయన కొనియాడారు బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతి సందర్భంగా బషీర్బాగ్ లోని బాబు జగ్జీవన్ రామ్ కు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు.బి .వెంకటేష్ అసిస్టెంట్ కమిషనర్ ex. ప్రసిడెంట్ TCTGOA

## టీఎన్జీవోస్ కేంద్ర సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం

బషీర్ బాగ్ వెలుతురు 4 ఏప్రిల్ :




హైదరాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలోటీఎన్జీవోస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా శ్రీ మారం జగదీశ్వర్ గారు మరియు ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ ఎస్.ఎం. హుస్సేనీ (ముజీబ్), గారు అసోసియేట్ అధ్యక్షులుగా కస్తూరి వెంకటేశ్వర్లు,గారు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారిగా శ్రీమతి ఉమాదేవి మరియు కేంద్ర కార్యవర్గ సభ్యులుగా రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, ఈరోజు టీఎన్జీవోస్ కేంద్ర సంఘం కార్యాలయంలో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని టీఎన్జీవోస్ హైదరాబాద్ నగర శాఖ అధ్యక్షులు శ్రీ కె. శ్రీకాంత్ గారు అత్యంత ప్రతిష్టాత్మకంగా, సమర్ధవంతంగా నిర్వహించడం విశేషం. నగర శాఖను శక్తివంతంగా ముందుకు నడిపిస్తున్న శ్రీకాంత్ గారి నాయకత్వం మరోసారి ప్రతిఫలించింది. శ్రీ కె. శ్రీకాంత్ గారి ఆధ్వర్యంలో మరియు కార్యదర్శి శ్రీ పంతులు హరికృష్ణ గారి పర్యవేక్షణలో రాష్ట్ర అధ్యక్షుడు మరియు ప్రధాన కార్యదర్శులకు ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు శ్రీ మెట్టు నాగిరెడ్డి, కోశాధికారి శ్రీ అమరేందర్, మహేష్ గౌడ్, వరలక్ష్మి, రాజు, స్వామి గౌడ్, మల్లికార్జున్, మహమూద్, గణేష్, విజయ్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు డా. రవిప్రకాష్ గారు, కేంద్ర సంఘం కార్యవర్గ సభ్యులు కొండల్ రెడ్డి, శైలజ, గీత తదితరులను సన్మానించి అభినందించారు.వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు మరియు ప్రాథమిక సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మరియు ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషిచేస్తామని హామీ ఇచ్చారు.

## అంటరానితనం నిర్మూలన కోసం జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్

బషీర్ బాగ్ వెలుతురు 5 ఏప్రిల్ :



అణగారిన వర్గాల హక్కుల కోసం, అంటరానితనం నిర్మూలన కోసం ఆయన జీవితాంతం పోరాడిన వ్యక్తి బాబు జగ్జీవన్ రామ్ అని పలువురు వక్తలు కొనియాడారు. బాబు జగ్జీవన్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి, లక్ పతి యాదగిరి గౌడ్, తోలుపునూరి కృష్ణ గౌడ్, సిపిఎం అంబర్ పేట నియోజకవర్గ ఇన్చార్జ్ మహేందర్ తదితరులు అంబర్ పేట్ లో బాబు జగ్జీవన్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కీర్తించారు. కార్యక్రమంలో నిర్వాహకులు లక్ష్మణ్, రాము, ఆర్ కే బాబు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామూహిక భవనంను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 05:

ఆదివారం జీహెచ్ఎంసీ దుండిగల్ సర్కిల్ పరిధి బౌరంపేట్ డివిజన్ లోని ఇందిరమ్మ కాలనీలో నూతనంగా నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామూహిక భవనంను బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన, అణగారిన వర్గాల హక్కుల కోసం, వారి అభ్యున్నతి కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన కృషి చిరస్మనీయమని అన్నారు. అంబేద్కర్ దూరదృష్టి, రాజ్యాంగ రచన వల్లనే ఈరోజు సమాజంలో అందరికీ సమాన హక్కులు లభిస్తున్నాయని తెలిపారు. ఈ సామూహిక భవనాన్ని గ్రామ వాసులు,ప్రజలు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ , నాచారం మురళి యాదవ్, బెంబడి బుచ్చిరెడ్డి, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగ జాతి కోసం ప్రాణాలర్పించడానికైనా సిద్ధం..

**మాదిగ మహాశక్తి కార్యక్రమంలో మోత్కుపల్లి భావోద్వేగం..**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**




మాదిగ సామాజిక వర్గం అభ్యున్నతికి అలుపెరగని పోరాటం చేస్తున్న తన మీద హత్య ప్రయత్నం జరిగిందని, మాదిగ జాతి కోసం ప్రాణం త్యాగం చేసేందుకు తాను సంసిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకులు మోత్కుపల్లి నర్సింహులు గద్దద స్వరంతో వ్యాఖ్యానించారు. మాదిగ జాతి ఓట్లు మాదిగ నాయకులకు వేసినప్పుడే మాదిగ జాతి సమగ్ర అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.దశాబ్దాలుగా మాదిగ జాతి ప్రజలు అగ్రవర్ణాలకు ఓటు బ్యాంకుగా మారిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా మాదిగ జాతి ఓటును సక్రమంగా వినియోగించుకుని రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని మోత్కుపల్లి నర్సింహులు పిలుపునిచ్చారు. దళిత ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాదిగ మహా శక్తి అనే చైతన్య సంస్థను నెలకొల్పారు మోత్కుపల్లి. అందుకు సంబంధించిన జెండాను, పాటల సీడీని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఆవిష్కరించారు. అంతకు ముందు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు మోత్కుపల్లి. జ్యోతి ప్రజ్వలన చేసి మాదిగ మహాశక్తి కార్యక్రమాన్ని శ్రీ మోత్కుపల్లి నర్సింహులు గారు ప్రారంభించారు. మాదిగ మహాశక్తి జెండా ముందు మిగిలిన రాజకీయ జెండాలు మట్టికరవాలని అన్నారు. మాదిగ మహాశక్తి జెండాలోని మూడు రంగులు కష్టాలకు, తిరుగుబాటుకు, ప్రేమకు చిహ్నాలని మోత్కుపల్లి తెలిపారు. జెండాలోని నీలం రంగు కన్నీళ్లు,కష్టాలకు గుర్తులని, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా ఇదే నీలి రంగును ఎంచుకుని చరిత్ర సృష్టించారని అన్నారు. ఇక పసుపు రంగు మాదిగ జాతికి చిరునామా అని, పసుపు రంగు తంగేడుపువ్వులా పవిత్రతకు, శుభాలకు గుర్తుగా ఉంటుందన్నారు. ఎరుపు రంగు విప్లవానికి, పరాక్రమానికి, పోరాటాలని చిహ్నమని, దశాబ్దాలుగా మాదిగ జాతి చేస్తుంది అదే పోరాటమని మోత్కుపల్లి గుర్తు చేసారు. మూడు అద్భుత సందేశాలిచ్చే మాదిగ మహాశక్తి జెండా తెలంగాణలో ప్రతీ మాదిగ సోదరుడి ఇంటి మీద రెపరెపలాడాలని మోత్కుపల్లి పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల ప్రకారం 28 మంది మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు శాసనసభకు పోటీ చేయాల్సిందేనని, ముగ్గురు మాదిగ అభ్యర్థులు లోక్ సభకు పోటీ చేసి తీరాల్సిందే నన్నారు మోత్కుపల్లి. మాదిగ ప్రజల ఓట్లు మాదిగ నాయకులకే వేస్తే రాజ్యాధికారం తప్పకుండా సిద్ధిస్తుందని పేర్కొన్నారు. మాదిగ జాతిని గౌరవించి సముచిత స్థానం కల్పించిన రాజకీయ పార్టీలతోనే కలిసి నడుస్తామన్నారు. మాదిగ, మాలలకు సమాన హక్కులను స్వర్గీయ ఎన్టీఆర్ కల్పించారన్నారు. మాల, మాదిగ ఇద్దరూ ఎన్నికల పోటీలో ఉంటే మాదిగ జాతి ప్రజలు మాదిగ అభ్యర్థికే ఓటు వేయాలని పిలుపునిచ్చారు మోత్కుపల్లి. నాగర్ కర్నూల్ లోక్ సభ ఎన్నికల్లో మల్లు రవి కి మాదిగలందరూ ఓటు వేస్తేనే గెలిచారని గుర్తు చేశారు. చుండూరు ఊచకోతకు బలైన మాలల తరుపున పోరాడి, ఏడు రోజులు శాసనసభను స్థంభింపచేసానని, మాలలకు న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహారణ దీక్ష చేస్తానని ఆనాడు ప్రభుత్వాన్ని హెచ్చరించానన్నారు. చుండూరు బాధితులకు న్యాయం జరగాలని ఆనాడు ఉమ్మడి రాష్ట్రం మొత్తం పర్యటించానని గుర్తుచేశారు. ఐనప్పటికీ భట్టి విక్రమార్క గానీ, వివేక్ వెంకటస్వామి గానీ, మల్లు రవి గానీ ఎవ్వరూ తనకు సంఘీభావం తెలపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కమ్మ, రెడ్డి, వెలమ సామాజిక వర్గాలు చాలా వృద్ధిలోకి వచ్చాయని, మాదిగ జాతిలో కూడా చైతన్యం రావాల్సి ఉందన్నారు మోత్కుపల్లి. రేవంత్ రెడ్డి తాను తెలుగుదేశం పార్టీలో కలిసి పనిచేసామని, కానీ రేవంత్ రెడ్డి అవకాశాలను అందిపుచ్చుకుని సీఎం అయ్యాడని, చిన్న కులంలో పుట్టిన తాను వెనకబడిపోయానని ఆందోళన వ్యక్తం చేశారు మోత్కుపల్లి. ఐనప్పటికి వెకడుగు వేసేది లేదని, మాదిగ జాతిలో చైతన్యం వస్తే రాజ్యాధికారం తప్పదన్నారు. పవన్ కళ్యాణ్ చూసి కాపు సామాజిక వర్గం ఏకం ఐనట్టు మాదిగ మహాశక్తి ద్వారా మాదిగలందరూ ఏకం కావాలన్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి మాదిగ ఇంటి మీద మాదిగ మహాశక్తి జెండా ఎగరాలన్నారు మోత్కుపల్లి. మాదిగ జాతి ఇకనైనా ఐక్యంగా పోరాడాలని, మాదిగ జాతికి శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు మోత్కుపల్లి నర్సింహులు. అనంతరం ఓపెన్ టాప్ జీపులో అశేష జనసందోహం మధ్య ర్యాలీగా వెళ్లి బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబు జగ్జీవన్ రావు విగ్రహానికి పూల వేసారు మోత్కుపల్లి నర్సింహులు. అక్కడే ప్రభుత్వ తరపున బాబూ జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న మంత్రి అడ్లూరి లక్ష్మణ్, మోత్కుపల్లిని చూసిన వెంటనే వేదిక మీదకు సాదరంగా ఆహ్వానించారు. మోత్కుపల్లి వేదిక మీదకు చేరుకోగానే అందరూ మర్యాద పూర్వకంగా లేచి నిలబడి మోత్కుపల్లికి అభివాదం చేశారు. అదే వేదిక మీద ఉన్న ప్రొఫెసర్ ఖాసిం మాత్రం నిలబడలేదు. వెంటనే మోత్కుపల్లి జోక్యం చేసుకుని ప్రొపెసర్ ఐతే లేచి నిలబడకూడదా అంటూ ప్రొఫెసర్ ఖాసింకు చురకలంటించారు. దీంతో అదేం లేదన్నా అంటూ ఠక్కున నిలబడి మోత్కుపల్లికి అభివాదం చేశారు ఖాసిం. ఆ తర్వాత మాదిగ మహాశక్తికి నెలకొల్పిన మోత్కుపల్లిని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అభినందించారు. అంతకు ముందు బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో మోత్కుపల్లి నర్సింహులుతో పాటు వివిధ రంగాలకు చెందిన మేధావులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ప్రొఫెసర్ గుండెడప్పు కనకయ్య, ముంజగల్ల విజయకుమార్, వాసు, డా. చిలుక భాస్కర్, ప్రొఫెసర్ నతానియేల్, ప్రొఫెసర్ విద్యాసాగర్, ప్రొఫెసర్ దీకొండ తిరుపతి, ప్రొఫెసర్ ఏడు తిరుపతి ప్రొఫెసర్ శంకర్, ఆర్ నారాయణ, పుల్లెల వీరాస్వామి వినయ్, స్పెన్, పారిజాతం సుమిత్ర దేవి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కులమతాల సంకెళ్ళను తెంచిన కవి సమ్మేళనం

**భూపతి వెంకటేశ్వర్లు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం**

**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**




కవి గళాలు గర్వంగా మానవత్వాన్ని చాటాయి కవులు కుల మతాల సంకెళ్లను తెంచిన కవి సమ్మేళనం అని ఆదర్శ భారతీయులంతా ఒక్కటై కుల మత అంతరాలు లేని సమాజాన్ని నిర్మాలించడానికి కంకణం కట్టిన రోజు అని కులమతాల అడ్డుగోడల్ని కూల్చుతూ మనుషుల్ని మనుషులుగా చూసే స్వప్నం సుందరయ్య కలలు కన్న స్వప్నమని అన్నారు కవి యాకూబ్ కవి సమ్మేళనం ప్రారంభించారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమం లో 65 మంది కవులు పాల్గొన్నారు ఈ సందర్భంగా కవి యాకూబ్ మాట్లాడుతూ కుల మత రహిత సమాజానికి ఈ కవి సమ్మేళనం ఆరంభమని సమసమాజ స్థాపనకు ఇది ప్రారంభమని అన్నారు సుందరయ్య విజ్ఞాన కేంద్రం కార్యదర్శి ఎస్ వినయ్ కుమార్ మాట్లాడుతూ కుల వ్యవస్థను ప్రశ్నించే కవిత్వం కావాలి. సమాజాన్ని పట్టిపీడిస్తున్న కులం పోవాలి అభివృద్ధికి అడ్డుగోడగా నిలిచిన కుల గోడల్ని కూల్చే కవులు కవుల అక్షరం ఆయుధాలు కావాలి కులం లేని సమాజం మన అందరి హితంగా కవుల ప్రతి అక్షరం ఒక యుద్ధం కావాలి అందుకే కవుల కళాలకు పదును పెట్టాలి సమానత్వ స్వప్నాన్ని పండించాలని కవులందరికి విజ్ఞప్తి చేశారు తెలంగాణ సాహితి కార్యదర్శి కె.అనందాచారి మాట్లాడుతూ కులం పునాదులపై ఒక జాతిని గానీ నీతిని గాని నిర్మించలేమన్నాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేల సంవత్సరాలుగా ఈ దేశం కులం పునాదులపై నిలబడటం వల్లనే ఒక జాతిగా మార లేక పోతుంది ఈ విషయాన్ని ప్రతి కవి, కళాకారుడు గ్రహించాలని ఒక సాంస్కృతిక యుద్ధమే సామాజిక పోరాటం ఈ కులంపై చేయాలని అన్నారు కులం పై విపరీతమైన సాహిత్యం సృష్టించాలని అన్నారు ఎస్ కే సలీమ మాట్లాడుతూ జపాన్ వాడు రోబోలను సృష్టిస్తున్నాడు అమెరికా వాడు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ని శాసిస్తున్నాడు కానీ మనం మాత్రం మనుస్మృతి చీకట్లలోని మగ్గిపోతున్న కవిత్వం అంటే కేవలం పదాల కలయిక కాదు కవి అక్షరం అగ్రకుల దురహంకారాన్ని దహించే అగ్ని కావాలి అని అన్నారు ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో గుప్త జ్యోత్స్న మౌనం శ్రీ మల్లిక్ మాస్టర్ జి ,వనపట్ల సుబ్బయ్య ,సాధనాల వెంకటస్వామి నాయుడు జనజ్వాల జి యాదగిరిరావు, పుష్యమి సాగర్ ,గొర్ల బుచ్చన్న రచన సాహు, రేణుక అయోల నాంపల్లి సుజాత ముజాయుద్దీన్ సందీప్ ఓటారికల్ మోహనకృష్ణ మహేష్ దుర్గే,అత్తులూరి విజయలక్ష్మీ, శ్రీధర్ గాజుల , తదితరులు పాల్గొన్నారు కుల మతాల గోడలు లేని కులరహిత సమాజం కోసం సాహిత్యం కళలే ఆయుధంగా పనిచేస్తామని కుల నిర్మూలన జరిగేంతవరకు మా కళాలకు గళాలకు పదును పెడతామని ప్రతిజ్ఞ చేశారు ఏప్రిల్ 11 నుండి 14 వరకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగబోయే నాలుగు రోజుల సాంస్కృతిక జాతర జయప్రదం చేసేందుకు కవులు కళాకారులు సన్నద్ధం అవుతామని అన్నారు

# సైబరాబాద్ లో వీకెండ్ –స్పెషల్ డ్రంక్ & డ్రైవ్ 205 మందిపై కేసులు

సైబరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:



సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్ స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారని సైబరాబాద్ ట్రాఫిక్ డిసిపి I రంజన్ రతన్ కుమార్ తెలిపారు. ఈ డ్రైవ్‌లో భాగంగా 205 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు.170 ద్విచక్ర వాహనదారులు,08 ఆటోలు,27 కార్లు, 00 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే —190 మంది 36 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,12 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య,03 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్ సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్ పోలీసులు పునరుద్ఘాటించారు. మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత -2023లోని సెక్షన్ 105 (కల్పబుల్ హోమిసైడ్ నాట్ అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉంది. గత వారం (30.03.2026-04.04.2026) లో మొత్తం 47 డ్రంక్ డ్రైవింగ్ కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో00 మందికి జరిమానా, జైలు శిక్ష,01 మందికి జరిమానా, సోషల్ సర్వీస్,46 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్ పోలీస్ అధికారులు తెలిపారు.



## ఇక్కడ చేయనోడు అక్కడికి పోయి నీతులు చెబుతున్నాడు

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

ఇటీవల కేరళ రాష్ట్ర ఎన్నికల సభలో సీఎం రేవంత్ రెడ్డి గారు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయ్ విజయన్ గారిని విమర్శించడం విడ్డూరంగా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిలో ప్రమాదానికి గురై చనిపోయిన వారు, వికలాంగులైన వారికి ఇవ్వాల్సిన ఎక్స్గ్రేషియా 20 కోట్ల రూపాయలు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి cm రేవంత్ రెడ్డి గారు ఇస్తామంటున్నారు తప్ప ఇప్పటివరకు ఇవ్వలేదు. 2024 జూలై 14 వ తేదీన స్వయంగా వారికి మేము గుర్తు చేస్తే ఈరోజే ఇస్తానని చెప్పాడు. అది చెప్పి కూడా 20 నెలలవుతున్నా అతిగతి లేదు. గీత కార్మికులకు పెన్షన్ 4వేలకు, ఎక్స్గ్రేషియా 10 లక్షలకు పెంచుతామన్నారు. ఇప్పటివరకు దాని ఊసే లేదు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదు. కేరళ Ldf ప్రభుత్వం కల్లు గీత కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తుంది. దేశంలోనే ఆదర్శవంతంగా నీరా పాలసీ అమలు చేస్తుంది. ఒక సామాన్యమైన కల్లు గీత కార్మిక కుటుంబంలో నుండి వచ్చిన కామ్రేడ్ పినరై విజయన్ ను ముఖ్యమంత్రిని చేసింది. 10 సంవత్సరాల పాటు వారు కేరళ ప్రభుత్వం ను విజయపథంలో నడిపారు. దేశంలోనే ఆదర్శవంత రాష్ట్రంగా నిలిపారు. అలాంటి గొప్ప వ్యక్తిని రేవంత్ రెడ్డి విమర్శించడం సూర్యునిపై ఉమ్మి వేయడమే. ఇలాంటి దిగజారుడు మాటలు కట్టిపెట్టి రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు చేయండి.



# సైబరాబాద్ సీపీ ఆఫీస్ లో సమీక్ష సమావేశం

• నిర్వహించిన రాష్ట్ర డీజీపీ బి శివధర్ రెడ్డి

సైబరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

ఆదివారం రోజున సైబరాబాద్ సీపీ ఆఫీస్ ఆడిటోరియం నందు తెలంగాణ డిజిపి బి శివధర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసు ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో అధికారులు, సైబర్ క్రైమ్, ట్రాఫిక్ పరిస్థితులు, క్రైమ్స్ ఇతర అంశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు.

**సైబరాబాద్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి**





ట్రాఫిక్ భద్రతపై అత్యంత కీలకమైన సూచనలు చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు మరియు పాదచారుల మరణాల రేటు ఎక్కువగా ఉండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేస్తూ, అలైవ్ అరైవ్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 13 నుంచి 18 వరకు రోడ్డు ప్రమాదాలపై అదేవిధంగా ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. "పెడస్ట్రియన్ కింగ్ ఆన్ ది రోడ్" (పాదచారులే రోడ్డుపై రాజులు) అనే నినాదం ఉన్నప్పటికీ, వారి ప్రాణాలు ప్రమాదాల్లో పోవడం దురదృష్టకరమని, దీనిని అరికట్టడానికి రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు.
కుటుంబ పోషణలో కీలక పాత్ర పోషించే 42-45 ఏళ్ల మధ్య వయస్సు గల వ్యక్తులు ఎక్కువగా రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని, తద్వారా ఆయా కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా వీధిన పడుతున్నాయని డీజీపీ గుర్తుచేశారు. ఈ క్రమంలో ప్రతి డ్రైవర్ చుట్టుపక్కల పరిసరాలను గమనిస్తూ వాహనం నడిపే "డిఫెన్సివ్ డ్రైవింగ్" (రక్షణాత్మక డ్రైవింగ్) పద్ధతిని అలవర్చుకోవాలని సూచించారు. రోడ్డు భద్రత అనేది కేవలం నిబంధనల అమలు మాత్రమే కాదని, అది ఒక బాధ్యతగా ప్రతి పౌరుడికి తెలిసేలా ఈ అవగాహన కార్యక్రమాలు రూపొందించాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు.
ట్రాఫిక్ భద్రతతో పాటు, సమాజంలో పెరుగుతున్న నేరాలు మరియు సైబర్ క్రైమ్స్ జరుగుతున్న తీరుపై డీజీపీ ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.
ప్రస్తుత కాలంలో సాంకేతికతను ఆసరాగా చేసుకుని కేటుగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని, వీటి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా మోసపోతే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. బాధితులు తక్షణమే స్పందించి సమాచారం అందించడం వల్ల నేరగాళ్లను పట్టుకోవడంతో పాటు, పోగొట్టుకున్న సొమ్మును తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.
సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ సైబరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, ఐటీ కారిడార్ వంటి ముఖ్య ప్రాంతాల్లో కమిషనరేట్ పరిధి విస్తరించి ఉందని తెలిపారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ఏర్పాటు చేసి 23 సంవత్సరాలు పూర్తయిన సందర్భం గా వివిధ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సైబరాబాద్ అభివృద్ధిలో ప్రధాన భాగం పోలీసుల సమగ్రత, కృషి మరియు ప్రజల రక్షణకు చూపిన ప్రతిష్టాత్మక పనితీరే అని ఆయన పేర్కొన్నారు.
అలాగే, మురికివాడల్లో నివసించే విద్యార్థులు నేరాలకు బారిన పడకుండా ఉండేలా చూసుకోవడం ముఖ్య లక్ష్యమని, అందు కోసమే సైబరాబాద్ పోలీస్ ఎన్జీవోల సహకారంతో నేర నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సీపీ సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీస్, సామాజిక సంస్థల సహకారం ఎంతో అవసరమని ఆయన తెలిపారు.
క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి మాట్లాడుతూ సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో నమోదైన నేరాలను వివరించారు. అత్యాచారం, హత్యలు, చోరీలు, దాడులు, స్నాచింగ్స్, దొంగతనాలు, ట్రాఫిక్ ఉల్లంఘనలు, సైబర్ క్రైమ్ మరియు ఇతర ప్రధాన నేరాలు చోటు చేసుకున్నాయి తెలిపారు. పోలీసులు పబ్లిక్ కు అవగాహన, ట్రాఫిక్ నియంత్రణ, సైబర్ సేఫ్టీ మరియు నేరాల నివారణ చర్యల పై అవగాహన కల్పిస్తామని తెలిపారు.
సైబరాబాద్ సైబర్ క్రైమ్స్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ ఇటీవల కాలంలో సైబర్ నేరాలు గణనీయంగా పెరుగుతున్నాయని, ముఖ్యంగా పార్ట్ టైమ్ జాబ్ ఫ్రాడ్, ట్రేడింగ్ ఫ్రాడ్, స్మిషింగ్, విషింగ్ కాల్ ఫ్రాడ్, డిజిటల్ అరెస్ట్ ఫ్రాడ్ వంటి నేరాలు అధికంగా నమోదవుతున్నాయని తెలిపారు. ఈ తరహా మోసాల ద్వారా ప్రజలు భారీగా నష్టపోతున్నారని, నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.అలాగే, సైబర్ క్రైమ్ కేసుల నమోదు సంఖ్య సంవత్సరానికొకసారి మారుతున్నప్పటికీ, నష్టాల పరంగా పరిస్థితి ఆందోళనకరంగా ఉందని చెప్పారు. సైబర్ పోలీస్‌లు వేగంగా స్పందించి మోసపోయిన డబ్బును ఫ్రీజ్ చేయడం, బాధితులకు తిరిగి చెల్లించడం వంటి చర్యలు చేపడుతున్నారని తెలిపారు.
ప్రజలు అపరిచిత లింకులు క్లిక్ చేయకుండా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని, పెట్టుబడులు పెట్టే ముందు సంబంధిత సంస్థల విశ్వసనీయతను పూర్తిగా పరిశీలించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వెంటనే హెల్ప్‌లైన్ లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని డీసీపీ సాయి మనోహర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ రంజన్ రతన్ కుమార్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహణలో పారదర్శకత, ఖర్చు తగ్గింపు, ప్రజల్లో అవగాహన పెంపు లక్ష్యంగా పలు కీలక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మొత్తం 96 బ్రెత్ అనలైజర్లలో 50 పరికరాలను ITM&C సాంకేతిక బృందం ఇన్‌హౌస్‌లో మరమ్మతు చేసి, వెండర్లపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు సుమారు రూ.4.50 లక్షల వరకు ఆదా సాధించామని వెల్లడించారు. 'Arrive Alive Campaign2026' తొలి దశలో భాగంగా 171 కార్యక్రమాలు నిర్వహించగా, 9,706 మంది ప్రజలు పాల్గొన్నారని చెప్పారు.
సంక్రాంతి పండుగ సమయంలో ఐటీ కారిడార్‌లో సుమారు 26 లక్షల వాహనాల రాకపోకలు నమోదయ్యాయని, సాధారణ రోజుల్లో 22 లక్షల వాహనాలు సంచరిస్తున్నాయని డీసీపీ తెలిపారు. పండుగల సమయంలో ట్రాఫిక్ 20 నుంచి 25 శాతం వరకు పెరుగుతుందని పేర్కొన్నారు. ట్రాఫిక్ మానిటరింగ్ కోసం 37 ప్రదేశాల్లో వాహన లెక్కింపు కెమెరాలు ఏర్పాటు చేసినట్లు, మొత్తం 169 జంక్షన్లు, 308 ట్రాఫిక్ పాయింట్లలో 167 మాన్డ్, 141 అన్‌మాన్డ్‌గా ఉన్నాయని వివరించారు. మాదాపూర్, గచ్చిబౌలి, కూకట్‌పల్లి, మియాపూర్, పటాన్‌చెరు తదితర ప్రాంతాల్లో ప్రత్యేక ట్రాఫిక్ నిర్వహణ చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. హెవీ వాహనాల తనిఖీలు, కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ కార్యక్రమాలు నిర్వహిస్తూ "Defensive Driving Saves Life" సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్‌పై కఠిన చర్యలు తీసుకుంటూ, డ్రైవింగ్ కౌన్సెలింగ్ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నామని డీసీపీ రంజన్ రతన్ కుమార్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమం లో కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, ఐపీఎస్., అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, ఐపీఎస్., శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, ఐపీఎస్., కూకట్పల్లి డీసీపీ రితిరాజ్, ఐపీఎస్., ట్రాఫిక్ డీసీపీ 2 ఎస్. శేషాద్రిని రెడ్డి, ఐపీఎస్., డీసీపీ క్రైమ్స్ ముత్యం రెడ్డి, డీసీపీ స్పెషల్ బ్రాంచ్ వై.వి. ఎస్. సుధీంద్ర, సైబర్ క్రైమ్స్ డీసీపీ టి. సాయి మనోహర్, సైబరాబాద్ సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ట్రాఫిక్ డీసీపీ 1 రంజన్ రతన్ కుమార్ మరియు వివిధ పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## పేదల ఆరోగ్యానికి ప్రాధాన్యం – ఉచిత వైద్య



• **శిబిరంలో 500 మందికి సేవలు: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**

చర్లపల్లి ఏప్రిల్ 5 వెలుతురు:

పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చెర్లపల్లి బస్ స్టాప్ వద్ద నాయకుడు కడియాల పోచయ్య జ్ఞాపకార్థం అపోలో వైద్యశాల సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి అదనపు కమిషనర్ వెంకటరమణ, చర్లపల్లి ఐల చైర్మన్ గోవింద్ రెడ్డి, మాజీ చైర్మన్లు కట్టంగూరు హరీష్ రెడ్డి, రోషి రెడ్డి, స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, పావని మణిపాల్ రెడ్డి, సింగరెడ్డి ధన్పాల్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలో పేదల ఆరోగ్య రక్షణ కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేసి మెరుగైన సౌకర్యాలు కల్పించామని తెలిపారు. చర్లపల్లి అభివృద్ధికి కడియాల పోచయ్య చేసిన సేవలను గుర్తుచేసుకోవాలని సూచించారు.ఈ వైద్య శిబిరంలో 500 మందికి పైగా ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మహేష్ గౌడ్, తాటి శ్రీనివాస్, గిరిబాబు, బూడిద శ్రావణ్ కుమార్, దప్పు యాదయ్య, నాగిళ్ల బాల్రెడ్డి, భరత్ రాజ్, అనిల్ కుమార్, గడ్డం యాదగిరి, రెడ్డి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి గూడ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

• **డాక్టర్ ఉక్కుల అశోక్ ఆధ్వర్యంలో**

ఇబ్రహీంపట్నం వెలుతురు ఏప్రిల్ 05:

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం చింతపల్లి గూడా ఎక్స్ రోడ్ లోబాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరిం చుకొని దళిత చైతన్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన్న కార్యక్రమాలు ఉ.09:30 గంటలకు దళిత చైతన్య వేదిక సంఘం రాష్ట్రఅధ్యక్షుడు డా ఉక్కుల అశోక్ గారిఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతికార్యక్రమం ని ర్వహించారు ఉ10:00గంటలకు చింతపల్లిగూడ x రోడ్ చౌరస్తావద్ద బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు సమర్పించిన ఆదిభట్లసర్కిల్ డిప్యూటీ కమిషనర్ బి సత్యనారాయణ రెడ్డి గారు జయంతి వేడుక లు ఘనంగా అధికారికంగానిర్వహించారుఈకార్యక్రమంలో పాల్గొన్న చింతపల్లిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు జోగునర్సింహ నాయకులు ఉడతల రవి కుమార్ గౌడ్ బిక్కునాయక్ ఆర్టీసీ కొంపల్లి



పాపిరెడ్డి దర్శనం లక్ష్మణ్ జక్క అనంతరెడ్డి, గౌని రాజు గౌడ్ ఉడుతల రాజుగౌడ్ దర్శ నం శివ కుమార్ మున్సిపాలిటీ సి బ్బంది జోగు ముత్యాలు రమేష్ జోగు పవన్ తదితర సిబ్బంది మరియు డివిజన్ చింతపల్లిగూడ మల్శెట్టి గూడ రాందాస్ పల్లి మంగళపల్లి గ్రామాలకు చెందిన వివిధపార్టీ ముఖ్యనాయకులు అనుబంధ సంఘాల అ ధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు స్వచ్ఛందంగా భారీ సంఖ్యలో తరలి ముందుకు వచ్చి విజయ వంతంచే శారు

## మంచాలలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

• **బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాబు**

మంచాల వెలుతురు ఏప్రిల్ 05:

మంచాల మండలం కేంద్రంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి, స్వాతంత్ర్య సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మంచాల భారత రాష్ట్ర సమితి శాఖ ఆధ్వర్యంలోమహనీయునికి నివాళులర్పించారు.జగ్జీవన్ రామ్ గారి జయంతి రోజున జరుపుకునే స మతా దివస్ సందర్భంగా సమాజంలోని వివక్షలకు వ్యతిరేకంగాసమానత్వం ఐక్యత సామాజిక న్యాయం కో సం ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని మండల అధ్యక్షుడు చీరాల రమేష్ మాజీ మార్కెట్ కమి టీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానకార్యదర్శి బహదూర్ మరియు భార త రాష్ట్రసమితి వివిధ గ్రామాల గ్రామశాఖ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

## జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీలలో సత్తాచాటిన క్రీడాకారులకు గదుపురస్కారం అందజేత

• **బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్**

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 05:

ఆదివారం జిహెచ్ఎంసి కొంపల్లి సర్కిల్ పరిధి దూలపల్లి లోని సెంట్ మాటిన్ ఇంజనీరింగ్ కళాశాల లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆడిటోరియంలో తెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 202526 సంవత్సరానికి గాను కరీంనగర్ లో జరిగిన స్టేట్ లెవెల్ లో పోటీలలో మహిళల, పురుషుల మరియు ఓవరాల్ ఛాంపియన్షిప్ మన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సాధించి మరియు అజ్మీర్(రాజస్థాన్)లో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ రన్నరప్ తెలంగాణా రాష్ట్ర మా సాధించిన సందర్భంగా ఛాంపియన్షిప్‌లో సత్తా చాటిన " మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్" సభ్యులకు నగదు పురస్కార అందజేత కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ, రాష్ట్రస్థాయిలలో సత్తా చాటిన అథ్లెట్స్‌కు మెమెంటోతో పాటు, నగదు పురస్కారం, బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన నిత్యజీవితంలో ఏదో ఒక క్రీడనుకొనసాగించినప్పుడు శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం, క్రమశిక్షణ పెంపొందు తాయన్నారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్షులు మర్రి లక్ష్మణ్ రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెక్రటరీ డి.లక్ష్మి, ట్రెజరర్ లక్ష్మమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటర్ Dr.P.J.V.రత్నా కుమార్, జాయింట్ సెక్రెటర్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.




## జగద్గిరిగుట్టను స్థాపించింది సిపిఐ పార్టీనే

• **సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్.**

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి ఏప్రిల్ 05:

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం పోరాడే సిపిఐ పార్టీ స్థానిక ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి అలాగే సిపిఐ చేసిన పోరాటాలను ప్రచారం చేయడానికి నిర్వహిస్తున్నటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు జగద్గిరిగుట్టలోని బీరప్ప నగర్ మరియు దేవమ్మ బస్తిలో గల్లి గల్లి తిరుగుతూ సిపిఐ చేసిన కార్యక్రమాలను మరియు ప్రజా సమస్యలను వివరించే కరపత్రాలను పంచడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా సిపిఐ పార్టీ కొన్ని లక్షల ఎకరాలను భూములు లేని పేద వాళ్లకు పంచిన చరిత్ర సిపిఐ కె ఉన్నదని దున్నేవానికే భూమి అనే నినాదంతో భూ పోరాటాలను నిర్వహించి ఇండ్లు లేని నిరుపేదలను సమీకరించి ప్రభుత్వ భూముల్లో ఎర్రజెండాలను పాతి గుడిసెలను వేయించిన చరిత్ర




కేవలం సిపిఐ పార్టీకే ఉన్నదని అన్నారు.అలా గుడిసెలు వేయించిన ప్రాంతమే నేటి జగద్గిరిగుట్ట అని అన్నారు. ఈ జగద్గిరిగుట్ట నేడు మినీ ఇండియా గా విరాజిల్లుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజలు మరియు రాష్ట్రంలోని వివిధ జిల్లాల ప్రజలు కలిసిమెలిసి జీవిస్తున్నరు అంటే దానికి కారణం గతంలో సిపిఐ చేసిన పోరాటాల వల్లనే ఇది సాధ్యమైందని కొనియాడారు. జగద్గిరిగుట్టలో కొత్తగా వచ్చిన వారికి ఈ చరిత్ర తెలియదనీ అలాంటి చరిత్రను తెలియజేయడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అదేవిధంగా అన్ని బస్తీలలో మరోసారి సిపిఐ పార్టీని బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందని కావున ప్రజలందరూ తమ సమస్యలను సిపిఐ పార్టీకి తెలియజేస్తే రానున్న రోజుల్లో పోరాటాలు నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఈ పాదయాత్ర సందర్భంగా బస్తీలలోని అనేక మంది ప్రజలు తమ తమ అభిప్రాయాలను పార్టీ నాయకులకు చెబుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసు రత్నం, మండల కార్యదర్శి కే స్వామి, మహిళా సమైక్య అధ్యక్షురాలు హైమావతి, సహాయ కార్యదర్శి హరినాథ్, ప్రజానాట్యమండలి అధ్యక్షుడు బాబు, న్యాయవాది సత్యనారాయణ, శాఖ కార్యదర్శులు సహదేవరెడ్డి కే వెంకటేష్, వీరస్వామి కొండయ్య, రాజు నాగేశ్వరి చంద్రయ్య బాలరాజు ఇమామ్ సామెల్ ఆశయ పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## CMRF సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు LOC చెక్కుల పంపిణీ.




కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 05:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే కె.పి. వివేకానంద చొరవతో CMRF సహాయ నిధి ద్వారా మంజూరైన LOC చెక్కులను 129 డివిజన్ మరియు 132 డివిజన్ కు చెందిన నాయకులు అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు. ప్రజల అత్యవసర వైద్య మరియు కుటుంబ అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ ఆర్థిక సహాయం వారికి ఉపశమనం కలిగించేలా ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు త్వరగా కోలుకొని సాధారణ జీవన విధానంలోకి రావాలని ఆకాంక్షించారు. ఈ ఆర్థిక సహాయం వారి కుటుంబాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. CMRF సహాయ నిధి ద్వారా అనేక మంది లబ్ధి పొందుతున్నారని వారు తెలిపారు. అర్హులైన వారు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని సూచించారు.
లబ్ధిదారుల వివరాలు:
నాగ మౌనిక, నివాసం: సంజయ్ గాంధీ నగర్, షాపూర్ నగర్, 129 డివిజన్ - రూ. 1,50,000/చెక్కు అందజేశారు. మరియు ముదిరెడ్డి రఘుమా రెడ్డి, నివాసం: ప్రసూన నగర్, చింతల్, 132 డివిజన్ - రూ. 2,00,000/చెక్కు అందజేశారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్దిరాములు, సుధాకర్ గౌడ్, గ్యానేశ్వర్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, యెల్లా గౌడ్, నదీమ్ రాయి, కాలే గణేష్, బాల మల్లేష్, మధు మోహన్, ప్రభు దాస్ మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మాదిగ జెఏసి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

మంచాల వెలుతురు ఏప్రిల్ 05:

మంచాల మండలం కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి.వేడుకల సందర్భంగా ఇబ్రహీంపట్నం మాదిగ జెఏసి చైర్మన్ కంబాలపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో మంచాల మండలంకేంద్రంలోఉన్న జగ్జీవన్ రామ్ అంబేద్క ర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మాదిగ ప్రజాప్రతితులను మరియు అద్వ కేట్లనుమాజీ ప్రజాప్రతినిధులను ఘనంగా సన్మానం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మంచాల సర్పంచ్ ఏర్పులమానస వినయ్ తాళ్లగూడెం సర్పంచ్ జోగుశంకరయ్య జాపాల సర్పంచ్ మంచాల రవి అడ్వకేట్ మంకు మురళిఇబ్రహీంపట్నం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పులచంద్రయ్య వవార్డు సభ్యులు కొండగారి శ్రావణ్ పంది శేఖర్ ఎర్ర శ్రీనివాస్ పల్నాటి జంగయ్య పల్నాటి వెంకటేష్ పల్లటి యాదయ్య నోముల లింగం కు



రుపక్కయాదయ్య చిన్న మంచాల బాబుమాదిగ జెఏసి వైస్ చైర్మన్ పళ్ళటి యాదయ్యజెఎసి ఊరు పక్క యాదయ్య యువజన నాయకులు కొంకణి విజయ్ కుమార్ ఊదరి నరసింహ ఎంఆర్ పిఎస్ మంచాల్ మం డల అధ్యక్షులు పళ్ళటీ సుధాకర్ ఆర్ఎంపి డాక్టర్ కుమార్ మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిం గారం సుమన్ ఎస్ఎఫ్ఐ నాయకులు కొండిగారి ప్రసాద్ రిపోర్టర్ లు పల్లటి జగన్ లింగంకు సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొ న్నారు

ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
ఆరుట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గ్రామశాఖ అధ్యక్షుడు నూకంబాలరాజ్ ముదిరాజ్ ఆధ్వ ర్యంలో జాగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసినివాళులర్పించారు ఈ కార్యక్రమంలోఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ఆరుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి చిందం శ్రీశైలం మార సురేష్ వార్డు సభ్యుడు ఆనంగల్ల జగన్నాథం ఇందిరమ్మ కమిటీ సభ్యులు చెరుకు నరసింహ గౌడ్ బుట్టి కృష్ణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెదిరే రమణారెడ్డి ,సురేష్ వస్పరికుమార్ చీమర్ల నరసింహ మల్లేష్ ముది రాజ్ యూత్ కాంగ్రెస్ నాయకులు అశోక్ ముదిరాజ్ ఎండి అష్రఫ్ ఉపాధ్యక్షులుఆమంచ జగన్ మధు గౌరిగే కృష్ణ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చీమర్ల గణేష్,శ్రీకాంత్ తరుణ్ కుమార్ పాల్గొన్నారు

## బేడ బుడగ జంగం రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు ఘన సన్మానం



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05:**
కరీంనగర్‌లో బేడ బుడగ జంగం రాజకీయ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం రోజున కార్పొరేటర్లు, కౌన్సిలర్లకు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది.
ఈ సందర్భంగా బేడ బుడగ జంగం కులం నుంచి కార్పొరేటర్‌గా విజయం సాధించిన భూపతి రవీందర్ ని వేదికపై ఘనంగా సత్కరించారు. ఆయన సాధించిన విజయం బేడ బుడగ జంగం సమాజానికి గర్వకారణమని పలువురు నాయకులు పేర్కొన్నారు. సమాజం రాజకీయంగా మరింత ముందుకు రావడానికి ఇలాంటి నాయకత్వం అవసరమని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలగాని శ్రీనివాస్ , డిప్యూటీ మేయర్ సునీల్ రావు విచ్చేసి అభినందనలు తెలియజేసి , బేడ బుడగ జంగం సమాజం సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి సాధించాలనే ఆశాభావం వ్యక్తం చేశారు.
కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన జాతీయ అధ్యక్షులు ఆల్ ఇండియా బేడ బుడగ జంగం కాన్ఫెడరేషన్ డాక్టర్ ఎన్ఆర్ వెంకటేశం మాట్లాడుతూ సమాజ ఐక్యత, రాజకీయ చైతన్యం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కడమంచి సహదేవుడు (రాష్ట్ర అధ్యక్షులు - బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి), సిరిపాటి వేణు (రాష్ట్ర అధ్యక్షులు - బేడ బుడగ జంగం జన సంఘం), మోటం రామ్ కుమార్ (బేడ బుడగ జంగం నాయకులు) ప్రోగ్రాం ఆర్గనైజర్ కళ్యాణం శరత్ చంద్ర, బేడ బుడగ జంగం మేధావుల ఫోరం నాయకులు, డాక్టర్ కళ్యెం ఆంజనేయులు, రిటైర్డ్ టీచర్ నరసింహ లతోపాటు బేడ బుడగ జంగం జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు, స్థానిక నాయకులు, యువజన నాయకులు సమాజ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం కేసీఆర్ క్యాంపు కార్యాలయంపై దాడి

- * గుంజేటి సర్పంచ్ దేశెట్టి పాటిల్...



**జహీరాబాద్ వెలుతురు, ఏప్రిల్ 05:**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, గజ్వేల్ శాసనసభ సభ్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు క్యాంపు కార్యాలయంపై జరిగిన దాడిని గుంజేటి గ్రామ సర్పంచ్ బొమ్మ దేశెట్టి పాటిల్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ఘటన రాష్ట్రంలో పెరుగుతున్న దౌర్జన్య పాలనకు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నేత కార్యాలయంపై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే చర్య అని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి సంఘటనలు ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తాయని, ప్రజాస్వామ్య విలువలను కించపరుస్తాయని అన్నారు. ఒక ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వం ప్రతిపక్షాల అభిప్రాయాలను గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉంటుందని గుర్తుచేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమవుతున్నందున ప్రజల దృష్టిని మరల్చేందుకు ఇలాంటి దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రతిపక్షాల గొంతును నొక్కివేయాలనే ఉద్దేశంతో ఈ విధమైన చర్యలు చేపట్టడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. అలాగే, ఈ దాడి తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై జరిగిన దాడిగా భావించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన అధికారం ప్రజల కోసం ఉపయోగించాల్సింది పోయి, రాజకీయ కక్ష సాధింపులకు వినియోగించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ప్రభుత్వాలు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని మంచి పాలన అందించాల్సిన అవసరం ఉందని, శాంతి, భద్రతలను కాపాడటం వారి ప్రధాన బాధ్యత అని సూచించారు. దాడులు, బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని, ఇటువంటి చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థనీయం కావని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఇలాంటి పాలనకు తగిన విధంగా బుద్ధి చెప్పడం ఖాయం అని సర్పంచ్ దేశెట్టి పాటిల్ హెచ్చరించారు.

## పస్తాపూర్‌లో ఈస్టర్ జోష్...భక్తులతో కిటకిటలాడిన ఈస్టర్ గుట్ట



- * ఈస్టర్ పండుగలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం...

**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
ఈస్టర్ పండుగ సందర్భంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మునిసిపల్ పరిధిలోని పస్తాపూర్ లోని ఈస్టర్ గుట్టలో నిర్వహించిన క్రీస్తు ఆరాధన కార్యక్రమం అత్యంత భక్తి శ్రద్ధలతో, ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం హాజరై క్రైస్తవ సోదర సోదరీమణులతో కలిసి ప్రార్థనలు చేసి ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వై. నరోత్తం మాట్లాడుతూ, 40 రోజులపాటు పాటించిన అంకిత దీక్ష అనంతరం గుడ్ ఫ్రైడేను ఆచరించి, "రన్ ఫర్ జీసస్" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతో విశ్వాసాన్ని మరింత బలపరుచుకున్నామని తెలిపారు. ఈస్టర్ పండుగ అనేది పునరుజ్జీవానికి ప్రతీకగా నిలుస్తూ ప్రతి మనిషికి కొత్త ఆశను నింపుతుందని అన్నారు. యేసుక్రీస్తు జీవితం కష్టాలను ఎదుర్కొంటూ ఆశను కోల్పోకుండా ముందుకు సాగేందుకు మార్గదర్శకమని, ఆయన మానవాళి కోసం చేసిన త్యాగం చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ శాంతి, ప్రేమ, సహనం వంటి విలువలను ఆచరిస్తూ ఐకమత్యంతో జీవించాలని పిలుపునిచ్చారు. పాస్టర్ మోజేస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీధర్ రెడ్డి, స్వప్న ప్రవీణ్, వై. తరుణ్, సంగీత, జయరాజ్, సురేష్, అశోక్, నర్సింలు, శ్రీధర్, రాములు, మశ్చందర్ తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు హాజరై ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఆర్టీఐ ప్రజల హక్కు...పారదర్శకతకు పునాది




- **ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్**
- **రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు**

**వెలుతురు నారాయణఖేడ్ ఏప్రిల్ 5:**
సంగారెడ్డి జిల్లా : ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ప్రభుత్వంపై ప్రశ్నించే హక్కు ఉండాలి, ఆ హక్కును బలపరిచే ముఖ్యమైన చట్టం రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ) అని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ దిగ్గే బాబు అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ..2005లో అమల్లోకి వచ్చిన ఆర్టీఐ చట్టం ద్వారా ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సమాచారాన్ని పొందే అధికారం కలిగారన్నారు. ఆర్టీఐ చట్టం ప్రతి పౌరుడి చేతిలో ఉన్న శక్తివంతమైన ఆయుధం. దీనిని సక్రమంగా వినియోగించుకుంటే సమాజంలో పారదర్శకత పెరుగుతుంది, అవినీతి తగ్గుతుందని అన్నారు. దేశ భద్రత, వ్యక్తిగత గోప్యతకు సంబంధించిన కొన్ని సమాచారం ఇవ్వరని స్పష్టం చేశారు.

**ఆర్టీఐ అంటే ఏమిటి?**
ఆర్టీఐ అనగా సమాచారం పొందే హక్కు. ఈ చట్టం ద్వారా ఏ పౌరుడైనా ప్రభుత్వ శాఖలు, కార్యాలయాలు ఎలా పని చేస్తున్నాయి, నిధులు ఎలా వినియోగిస్తున్నారు. వంటి వివరాలు తెలుసుకోవచ్చు.

**ఎందుకు అవసరం?**
ప్రభుత్వంలో పారదర్శకత పెరుగుతుంది. అవినీతి తగ్గించడంలో సహాయం చేస్తుంది. ప్రజలకు తమ హక్కులపై అవగాహన కలుగుతుంది. అధికారులు బాధ్యతాయుతంగా పని చేయడానికి ప్రేరణనిస్తుంది.

### ఆర్టీఐ ఎలా దరఖాస్తు చేయాలి?



సాధారణ కాగితంపై లేదా ఆన్‌లైన్ ద్వారా ఆర్టీఐ దరఖాస్తు చేసుకోవచ్చు. సంబంధిత శాఖకు ప్రశ్నలు స్పష్టంగా రాయాలి. చిన్న ఫీజు సాధారణంగా రూ.10 చెల్లించాలి. 30 రోజుల్లోపు సమాధానం ఇవ్వడం తప్పనిసరి.
ఏ సమాచారాన్ని పొందవచ్చు?
ప్రభుత్వ పథకాల వివరాలు, ఖర్చుల లెక్కలు, నియామకాలు, టెండర్లు, ప్రజలకు సంబంధించిన సేవల వివరాలు అడగవచ్చు.
30 రోజుల్లో సమాచారం ఇవ్వని యెడల
రైట్ టు ఇన్ఫర్మేషన్ యాక్ట్ (ఆర్టీఐ), 2005 ప్రకారం 30 రోజుల్లో సమాచారం ఇవ్వకపోతే నిరాకరించినట్లేగా పరిగణిస్తారు.
ఫస్ట్ అప్పీల్ మీరు అప్లికేషన్ ఇచ్చిన తేదీ నుండి 30 రోజులు పూర్తయ్యాక సంబంధిత విభాగంలోని ప్రథమ అప్పీలు ఉన్నత అధికారి దగ్గర అప్పీల్ వేయాలి, ఇది సాధారణంగా అదే కార్యాలయంలో ఉన్న ఉన్నత అధికారికి అందజేయాలి. సెకండ్ అప్పీల్ ఫస్ట్ అప్పీల్‌కు సరైన సమాధానం రాకపోతే 90 రోజుల్లో కేంద్ర సమాచార కమిషన్ లేదా రాష్ట్ర సమాచార కమిషన్ వద్ద సెకండ్ అప్పీల్ వేయాలి. ఫిర్యాదు నేరుగా కూడా మీరు సమాచార కమిషన్ వద్ద కంప్లైంట్ ఇవ్వవచ్చు. అప్లికేషన్ తీసుకోకపోతే ఫీజు అనవసరంగా అడిగితే, సమాచారం ఇవ్వకుండా ఆలస్యం చేస్తే, జరిమానా ఆర్టీఐ అధికారి (పి.ఐ.ఓ) తప్పు చేసినట్లయితే రోజుకు రూ.250 చొప్పున, గరిష్టంగా రూ.25,000 వరకు జరిమానా విధించవచ్చు. పరిహారం మీకు నష్టం జరిగితే, కమిషన్ పరిహారం ఇవ్వమని ఆదేశించవచ్చు అని అన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ జయంతి సందర్భంగా ఘన నివాళులు

- **జహీరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకుల నివాళులు...**
- **అణగారిన వర్గాల కోసం పోరాడిన మహానేతగా స్మరణ....**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
డా. బాబు జగ్జీవన్ రావ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణంలోని పస్తాపూర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఆధ్వర్యంలో న్యాల్కల్ మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు భాస్కర్, సర్పంచులు మచ్చేందర్, శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచులు జగదీశ్, చిన్న రెడ్డి, విజయ్, సురేష్, స్వామి దాస్, మండల బీసీ సెల్ అధ్యక్షులు అమీత్ కుమార్, నాయకులు బాల్ రాజ్, ఆశప్ప, శ్రీకాంత్, అనిల్, రాజు, రాయిపల్లి (డి) ఉప సర్పంచ్ స్వామిదాసు తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రావ్ అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడని కొనియాడారు. అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడుతూ సమానత్వ సమాజం నిర్మాణానికి కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు. అఖిల భారత నిమ్న వర్గాల లీగ్ స్థాపనలో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తుచేశారు. అదేవిధంగా జవహర్‌లాల్ నెహ్రూ మధ్యంతర ప్రభుత్వంలో తొలి మంత్రివర్గ సభ్యుడిగా సేవలందించడంతో పాటు భారత రాజ్యాంగ సభలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. దేశ రక్షణ మంత్రిగా, అనంతరం ఉప ప్రధానమంత్రిగా పనిచేసి దేశ అభివృద్ధికి విశేష కృషి చేశారని అన్నారు. దళితుల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన మహానేతగా డా. బాబు జగ్జీవన్ రావ్ గారి సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాయకులు పేర్కొన్నారు.

## 40 రోజుల అంకిత దీక్ష ఫలితమే ఈస్టర్ పర్వదినం



- **కౌన్సిలర్ జి. శ్రీధర్ రెడ్డి...**
- **పస్తాపూర్ ఈస్టర్ గుట్టలో ఘనంగా ఆరాధన కార్యక్రమం...**

**జహీరాబాద్ వెలుతురు , ఏప్రిల్ 05:**
ఈస్టర్ పండుగ సందర్భంగా ఆదివారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధి పస్తాపూర్ వార్డులోని ఈస్టర్ గుట్టలో నిర్వహించిన ప్రత్యేక ఆరాధన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గంకటి శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని క్రైస్తవ సోదర సోదరీమణులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈస్టర్ పర్వదినం 40 రోజుల అంకిత దీక్షకు ప్రతిఫలమని తెలిపారు. క్రైస్తవులు పాటించే ఈ పవిత్ర దినాలు మనిషికి ఆత్మపరిశుద్ధి, సేవా భావం, క్రమశిక్షణను నేర్పుతాయని పేర్కొన్నారు. గుడ్ ఫ్రైడే రోజున యేసుక్రీస్తు త్యాగాన్ని స్మరించుకుని, అనంతరం నిర్వహించిన "రన్ ఫర్ జీసస్" వంటి కార్యక్రమాలు విశ్వాసాన్ని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈస్టర్ పండుగ పునరుజ్జీవానికి ప్రతీక అని పేర్కొంటూ, యేసుక్రీస్తు జీవితం మానవాళికి మార్గదర్శకమని చెప్పారు. ఆయన ఇచ్చిన శాంతి, ప్రేమ, సమాధాన సందేశాన్ని ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి కూడా పాల్గొని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం పెంపొందాలని ఆకాంక్షించారు. పాస్టర్ మోజేస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆరాధన కార్యక్రమంలో కౌన్సిలర్లు స్వప్న ప్రవీణ్, స్థానిక నాయకులు, పెద్ద సంఖ్యలో క్రైస్తవ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## జాతీయ భద్రత , దేశహితం, భరతమాత సేవ కోసం పనిచేసే ఏకైక పార్టీ బిజెపి

- **బిజెపి కుటుంబ సభ్యులందరికీ పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...**
- **బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర...**



**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05:**
జాతీయ భద్రత , దేశ హితం, భరతమాత సేవ కోసం దేశంలో పనిచేసే ఏకైక పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. ఏప్రిల్ 6 న 47వ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ పార్టీ పిలుపు మేరకు ముందస్తు వేడుకల్లో భాగంగా ఆదివారం రోజున బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర అలుగునూర్ (శ్రీ వెంకటేశ్వర కాలనీ)లోని తన స్వగృహంపై పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కళ్యాణ్ చంద్ర మాట్లాడుతూ 1980 ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ నేతృత్వంలో స్థాపించబడిన భారతీయ జనతా పార్టీ నేడు ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తలు కలిగిన పార్టీగా ఆవిర్భవించిందన్నారు. వరల్డ్ లార్జెస్ట్ పార్టీ గా బిజెపి అవతరించడానికి ప్రధాన కారణం పార్టీ సిద్ధాంతమేనన్నారు. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ నినాదమే బీజేపీ నీ తిరుగులేని శక్తిగా మార్చిందన్నారు. ఇద్దరు ఎంపీలతో ప్రారంభమైన బిజెపి ప్రస్థానం నేడు దేశాన్ని ఏలే స్థితికి వచ్చి, వరుసగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడుసార్లు అధికారంలోకి వచ్చిందన్నారు. ప్రజలు బిజెపి పట్ల దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని విశ్వసాన్ని వమ్ము చేయకుండా ముందు కొనసాగుతుందన్నారు. బిజెపి బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పార్టీ శ్రేణుల శ్రమ కూడా మరువలేనిదన్నారు. ముఖ్యంగా కేంద్రంలోని మోదీ ప్రభుత్వం జాతీయ భద్రతకు , దేశ అభివృద్ధి కోసం పెద్ద పీట వేసి ముందు కొనసాగుతుందన్నారు. ప్రధానంగా దేశ సమస్యలను గుర్తించడం భవిష్యత్ లో వాటి తీవ్రతను తగ్గించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రపంచంలోని అనేక దేశాలు పరస్పర యుద్ధాలతో విచ్ఛిన్నమవుతున్నాయని, భారతదేశం మాత్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధిస్తూ విశ్వ గురువు దిశలో ముందుకు దూసుకుపోతుందన్నారు. మేకిన్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భరభారత్ బలోపేతమే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రధానంగామోడీ 2014లో వచ్చాక దేశంలో ప్రతీ రంగంలోనూ శాశ్వత పరిష్కారం కోసం ప్రణాళికా బద్ధంగా ముందుకు కొనసాగుతున్నారని తెలిపారు. దేశానికి , రాష్ట్రాలకుబిజెపి ప్రభుత్వాలే శ్రీరామరక్ష అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.

# మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా

- **సమానత్వం కోసం ఆయన చూపిన మార్గంలో నడవాలి...**



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి సందర్భంగా కోహిర్ మండలంలోని పీచేర్యాగడి పాత తాండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఘనంగా వేడుకలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రామావత్ భీమి బాయి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర సమరయోధుడిగా మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడిన గొప్ప నాయకుడని అన్నారు. ఆయన తన జీవితమంతా సామాజిక అసమానతల నిర్మూలనకు అంకితం చేసి, బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయడానికి కృషి చేశారని తెలిపారు. ఆయన ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పేర్కొన్నారు.
కోహిర్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్ మాట్లాడుతూ... ఒకవైపు దేశ స్వాతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొంటూనే, మరోవైపు సమాన హక్కుల కోసం అణగారిన వర్గాల పక్షాన నిలిచిన యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. కులరహిత సమాజ నిర్మాణం ఆయన కలగా ఉండేదని, ఆ కలను నిజం చేయడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఫక్కు సింగ్, రామావత్ సోమ్లా నాయక్, కేతావత్ కిషన్, రామావత్ వకీల్, రామావత్ పరశురామ్, బానోత్ రాములు, రామావత్ లక్ష్మణ్, రవి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి



నార్కట్ పల్లి వెలుతురు ఏప్రిల్ 04:

నార్కట్ పల్లి బస్సు డిపో దగ్గర మాజి ఉప ప్రధాని, స్వాతంత్ర సమరయోధులు బాబు జగ్జీవన్ రామ్ 119 వ జయంతి ఈ రోజు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అఖిల పక్షాల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహనీయుని ఆశయ సాధన కోసం పేద ప్రజల అభివృద్ధి పని చేసి పని గంటలు తగ్గించిన మహా నాయకుడు అని చిరుమర్తి యాదయ్య కొనియాడారు.

యొక్క కార్యక్రమంలో నాయకులు చింతపల్లి భయ్యన్న మంద మారయ్య చెరుకుపల్లి చంద్రయ్య బోడ యల్లయ్య లింగాల యాదయ్య బోడ శంకర్ జిల్లా యాదయ్య వడ్డేపల్లి నాగరాజు అదిమల్ల యాదగిరి మాదాసు నరేష్ వీసం లక్ష్మయ్య అమనగంటి ఐలయ్య చెన్నారపు సత్తయ్య చింత లక్ష్మణ్ చిరుమర్తి ఉపేందర్ బోలుగురి శివ మంద గిరి ముప్పిడి మారయ్య చిరుమర్తి సంపత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా డా,, బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు .



మోత్కూర్, ఏప్రిల్ 5,(వెలుతురు న్యూస్ ):

స్వాతంత్ర్య సమరయోధుడు, హరిత విప్లవ నిర్మాత, ప్రముఖ రాజనీతిజ్ఞుడు అయిన డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 119వ జయంతిని మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని చెరువు కట్ట దగ్గర BRS పార్టీ మండల, మున్సిపాలిటీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమంలో
మున్సిపల్ అధ్యక్షులు జంగ శ్రీను,మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్లు కొణతం యాకుబ్ రెడ్డి,చిప్పలపల్లి మహేంద్రనాథ్,మున్సిపల్ ప్రధాన కార్యదరి గజ్జి మల్లేష్, మున్సిపల్ కౌన్సిలర్ కొండ శోభ సోమ్మళ్లు,జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ దాసరి తిరుమలేష్,నాయకులు బయ్యని పిచ్చయ్య,పురుగుల మల్లయ్య,నల్ల ప్రభాకర్,బత్తిని తిరుమలేష్,కోక భిక్షం,చొల్లేటి నరేష్,కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి, అన్నందాసు విద్యా సాగర్, గుంటి దేవ,చేతరాశి వెంకన్న, జంగ సతీష్, కల్వల శోభన్,చెడిపల్లి రఘుపతి,జిట్ట సాయి కుమార్,దాసరి నవీన్ కుమార్,పొన్నెబోయిన మచ్చగిరి, బందేల శ్రీను,అన్నందాసు మచ్చగిరి,కూరెళ్ళ రమేష్,చుక్క అశోక్, దాసరి నరేష్, గజ్జెల్లి మల్లికార్జున్,దాసరి ఎలెందర్ తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా



- పస్తాపూర్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నివాళులు....
- భారతరత్న ప్రకటించాలని డిమాండ్....

జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

స్వాతంత్ర్య సమరయోధుడు, రిజర్వేషన్ల పరిరక్షుడు డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని పస్తాపూర్‌లోని జగ్జీవన్ రామ్ కుడలి వద్ద ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అబ్రహం మాదిగ, మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, డా. బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగానే కాకుండా దళిత ఉద్యమ నాయకుడిగా, రిజర్వేషన్ల పరిరక్షుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఆధునిక భారతదేశ సమగ్రాభివృద్ధికి పునాదులు వేసిన మహానేతగా ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.
దళిత జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేసిన ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని, ఆయన ఆశయాలు సమాజానికి మార్గదర్శకమని తెలిపారు. భారతదేశంలో అత్యధిక కాలం కేంద్రమంత్రిగా సేవలందించిన అపజయంలేని రాజకీయ నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారని అన్నారు. డా. బి.ఆర్. అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లను రక్షణ కవచంలా కాపాడిన మహానేత బాబు జగ్జీవన్ రామ్ నని కొనియాడారు.
అందుకే ఆయనకు భారతరత్న పురస్కారం ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లాస్ మాదిగ (జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్), జయరాజు (జిల్లా ఉపాధ్యక్షులు), టింకు మాదిగ (జహీరాబాద్ మండల అధ్యక్షులు), మైకల్ (ఝరాసంగం మండల అధ్యక్షులు), నిర్మల్ (మొగుడంపల్లి అధ్యక్షులు), సూకుమార్, కిట్టు, డింపుల్, దిలీప్, అబ్రహం, అజయ్, దానియేల్, హేబెల్, వినోద్, మాణిక్యం తదితరులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

# అవినీతి రహిత పార్టీలనే ప్రజలు ఆదరిస్తారు..

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్.

మోత్కూర్, ఏప్రిల్ 5,(వెలుతురు న్యూస్ ):

సైద్ధాంతిక సిద్ధాంతం కలిగిన పార్టీలే ప్రజలు ఆదరిస్తారని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తూళ్ళ వీరేందర్ గౌడ్, జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో జరిగిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడుతూ పార్టీ నిర్మాణం బూతు స్థాయి నుండి పార్టీని బలోపేతం చేసినప్పుడే పార్టీ అధికారంలోకి రాగలదని అన్నారు అవినీతికి వారసత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాటం చేయటం వలనే భారత దేశంలో బిజెపి అతిపెద్ద పార్టీగా అవతరించి అధికారంలోకి వచ్చిందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కచ్చితంగా బిజెపి





పార్టీ అధికారంలోకి రావడానికి ప్రతి కార్యకర్త సైనికుల వలె పనిచేస్తే అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జనగణన సర్వేలో సర్వే ప్రతిష్టంగా అయ్యేటట్టు బి. ఎల్.ఓ.లకు సహకరించాలని కోరారు.నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లి అమలు అయ్యేటట్టు చూడాలని అన్నారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు చాడ మంజుల అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాసరావు, ప్రశిక్షణ ప్రబారి గౌరీ శ్రీనివాస్,మోత్కూరు రూరల్ మండల అధ్యక్షులు గూడెం మధుసూదన్, అడ్డగూడూరు అధ్యక్షులు అనుబోతు సైదులు, జిల్లా నాయకులు కొణతం నాగార్జున రెడ్డి, బయ్యని చంద్రశేఖర్, కూరాకుల వెంకన్న, పోచం సోమయ్య,ఏనుగు జితేందర్ రెడ్డి,చేకూరి మల్లేశం, జినుకల దశరథ, అన్నెపు సత్యనారాయణ, యేశపోయిన రమణ, మధు,సోమేశ్వరి, వనం రేణుక, ఎడ్ల రాము,రమాదేవి, దొంతర బోయిన ధనలక్ష్మి, సత్యనారాయణ ,గొడుగు కవిత, చంద్రమౌళి, మోత్కూరు బ్రహ్మచారి, బిమిడి తిరుమల్ రెడ్డి, బండ నరసింహ, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా ఇవే మా ఘన నివాళులు

యాదాద్రి భువనగిరి నందనం ఏప్రిల్, 5 (వెలుతురు న్యూస్):

నందనం గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నాగేల్లి గిరిజ రమేష్ గౌడ్ గారు మాట్లాడుతూ ఈ దేశానికి 30 పర్యాయాలు కేంద్ర మంత్రిగా పనిచేస్తూ పేదలకు అన్నం పెట్టేందుకు ఆహార గింజలు నిల్వ చేసుకోనుటకు గోదాములు ఏర్పాటు చేసినారు. అదేవిధంగా సామాజిక న్యాయం కోసం తుది శ్వాస వరకు పోరాడినారూ కాబట్టి సబ్బండ వర్గాలు ఏకమై సమ సమాజా స్థాపనకు కృషి చేయాలని ఆమె అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మొలుగు.లక్ష్మయ్య.పెద్దలు మట్ట ధనుంజయ్ గౌడ్ కంటేశ్వర ఓంకార్ మట్ట కుమార్ గౌడ్



కొలను పెంటారెడ్డి విద్యావేత్త కొండాపురం రామ్ కొండాపురం శ్రీను కొండాపురం యాదగిరి మట్ట దశరథ గౌడ్ సుర్వి అంజయ్య గౌడ్ పోలపాక మైసయ్య పొట్ట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మట్ట ధనుంజయ్ గౌడ్ మాట్లాడుతూ నందనం గ్రామంలో మా నాన్నగారైన స్వర్గీయులు మట్ట సత్తయ్య గారి జ్ఞాపకార్థంగా బాబు జగజీవన్ రామ్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. జై జగ్జీవన్ రామ్ జై జై జగ్జీవన్ రామ్.*

# టెస్కో సంస్థకు ఇచ్చే టెండర్లను ప్రభుత్వం కొనసాగించాలి

- చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు

మోత్కూర్, ఏప్రిల్ 5, (వెలుతురు న్యూస్ ):

రాష్ట్ర ప్రభుత్వం టెస్కో సంస్థకు ప్రతీ సంవత్సరం ఇచ్చే టెండర్లను రద్దు చేసి వారి అనుంగు ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలనే ఆలోచన వెంటనే విరమించుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు.ఈ నిర్ణయం వల్ల వేలాది మంది నేతన్నల ఉపాధి ప్రమాదంలో పడుతుందని వారు పేర్కొన్నారు.ఆదివారం మోత్కూర్‌లో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థుల యూనిఫారాలు, దుప్పట్ల తయారీ బాధ్యతను రాష్ట్ర చేనేత సహకార సంఘం టెస్కో ద్వారా నిర్వహిస్తున్నదన్నారు. అయితే 202627



విద్యా సంవత్సరానికి సంబంధించిన సుమారు రూ.105.50 కోట్ల విలువైన యూనిఫాం టెండర్‌ను ప్రభుత్వం రద్దు చేసి ప్రైవేట్ సంస్థలకు ఇవ్వాలని భావించడం తీవ్ర ఆందోళనకు గురిచేస్తోందని అన్నారు.ప్రస్తుతం విద్యాశాఖతో పాటు వివిధ సంక్షేమ శాఖల నుండి వచ్చే ఆర్డర్లు కూడా నిలిపివేయడంతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పనుల కొరతతో సహకార సంఘాలు నష్టాల్లో ఉన్నాయని, కార్మికులు జీవనోపాధి కోసం ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ఇలాంటి పరిస్థితుల్లో మతి తప్పిన ప్రభుత్వ నిర్ణయం చేనేత రంగాన్ని మరింత బలహీనపరుస్తుందని విమర్శించారు. కాబట్టి ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ప్రైవేట్ టెండర్లను రద్దు చేసి టెస్కో ద్వారానే ఆర్డర్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే వివిధ శాఖల నుండి వచ్చే పనులను చేనేత సహకార సంఘాలకు అప్పగించి, కార్మికులకు ఉపాధి భద్రత కల్పించాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

- హుగ్గేల్లీ గ్రామంలో ఘనంగా జయంతి వేడుకలు....
- సర్పంచ్ విమల శ్రీనివాస్ రెడ్డి నివాళులు....

జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలంలోని హుగ్గేల్లీ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పట్లోళ్ళ విమల శ్రీనివాస్ రెడ్డి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా, కేంద్ర మంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా దేశానికి విశేష సేవలు అందించారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడిగా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన, అనంతరం బడుగు బలహీన



వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు.
అంటరానితనం నిర్మూలన, సామాజిక సమానత్వం సాధన కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని తెలిపారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చూపిన దారిలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. యువత ఆయన ఆలోచనలు, సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ గారికి ఘన నివాళులు అర్పించారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు .



మోత్కూర్, ఏప్రిల్ 5,(వెలుతురు న్యూస్ ):

మోత్కూరు మండలం ఆనాజిపురం గ్రామ పరిధిలో హైవే 930 పి పై ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుని ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, బుజిలాపురం గ్రామానికి చెందిన దయ్యాల వెంకన్న తన భార్య కళమ్మ, కుమారుడు ఉపేందర్‌తో కలిసి బైక్ పై తమ స్వగ్రామం నుంచి అమ్మనబోలు వైపు వెళ్తున్న క్రమంలో అనాజిపురం చౌరస్తా వద్ద బైక్ రోడ్డు దాటుతుండగా తిరుమలగిరి వైపు నుంచి అతివేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. కారు ఖమ్మం జిల్లా మణుగూరు కి చెందిన దించనాల కమలాచారికి చెందినదిగా గుర్తించారు.ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురికి గాయాలు కాగా, స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ లో కామినేని ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

# కష్టాలపై విజయానికి ప్రతీక ఈస్టర్



- పోతుల వినోద్ యాదవ్

మౌలాలి, ఏప్రిల్ 05 వెలుతురు:

“ఏ కష్టమూ శాశ్వతం కాదు, ఏ అన్యాయమూ చివరికి గెలవదు” అనే సందేశాన్ని ప్రపంచానికి తెలియజేసే పవిత్రమైన పండుగ ఈస్టర్ అని ప్రముఖులు పేర్కొన్నారు.సాయినాథ్‌పురంలోని బెతల్ గోస్పెల్ చర్చ్‌లో ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనా కార్యక్రమంలో క్రీస్తు పునరుత్థాన మహిమను విశ్వాసులకు వివరిస్తూ, ఆయన జీవితం మనిషికి ఆశ, నమ్మకం, ధైర్యం అనే విలువలను అందిస్తుందని పాస్టర్లు సందేశమిచ్చారు. ఈస్టర్ పండుగ మనిషి జీవితంలో కొత్త ఆశలు, ఆనందాలు నింపే పర్వదినమని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన 186 డివిజన్ మౌలాలి అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో ప్రేమ, శాంతి, సహనం పెంపొందించేందుకు ఈస్టర్ వంటి పండుగలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు.
అలాగే మల్కాజ్గిరి యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, ప్రేమ్, చంద్రకాంత్ తదితరులు పాల్గొని విశ్వాసులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రార్థనలు నిర్వహించారు.చివరగా క్రీస్తు పునరుత్థానం ప్రతి ఇంట్లో సంతోషం, శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ సభ ముగిసింది.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు వెళ్ళాలి

- జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి

రంగారెడ్డి జిల్లా వెలుతురు ఏప్రిల్ 05:

ఆదివారం హైదరాబాద్లోని నాంపల్లిలో జరిగిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలకు హాజరయ్యారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అసమానతలు, దురాచారాలు, అణగారిన వర్గాల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు.
స్వతంత్ర భారతదేశ తొలి దశలో కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా పని చేశారని, తదనంతరం రాజకీయాలలో ఎదుగుతూ కేంద్ర వ్యవసాయ, రక్షణ శాఖల మంత్రిగా సేవలందించి, ఉప ప్రధానమంత్రిగా దేశానికి కీలక సేవలు అందించారని తెలిపారు. దాదాపు ఐదు దశాబ్దాలపాటు ప్రజల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేసిన గొప్ప నాయకుడిగా ఆయనను స్మరించారు. బాబు జగ్జీవన్ రామ్ డాక్టర్ అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ దళిత వర్గాలకు రిజర్వేషన్ల అమలులో కీలక పాత్ర పోషించారని తెలిపారు కార్మిక, వ్యవసాయ, రక్షణ మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా దేశానికి విశేష సేవలు అందించిన మహనీయుడని కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కొరకు మనం అందరం కలిసి పని చేయవలసిన అవసరం ఉందని అన్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామరావు, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు..

కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:

రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు రామకృష్ణ గణేష్ ఉత్సవ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు యూత్ కమిటీ అధ్యక్షులు భార్గవ్, కార్యదర్శి నందు, ఖజాంచీ అశ్విత్ నేతృత్వంలో ఉత్సాహభరితంగా సాగాయి. సుమారు 50 మంది యూత్ కమిటీ సభ్యులు పాల్గొని పురేందర్ రెడ్డిని శాలువాలతో సన్మానించి, కేక్ కట్ చేయించి, స్వీట్లు తినిపిస్తూ




ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గణేష్, తాండవ కృష్ణ, శ్రీధర్, సుధాకర్, సంజీవరెడ్డి, ప్రసాద్, జి. నర్సింగరావు, వెంకటేశ్వరరావు, జలంధర్ రెడ్డి, ఈ. రాజేందర్, కాశీనాథ్ యాదవ్, సి.కె. రెడ్డి, అరవింద్ రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నర్సింగరావు, ప్రసాద్, శ్రీధర్ రావు, గణేష్ ఆధ్వర్యంలో విందు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, గత రెండు రోజులుగా కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వామ్యమైన యూత్ కమిటీ సభ్యులు, స్నేహితులు, కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జాతీయ మీడియా ని అవమానం చేసిన జగన్

- కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాసరావు



విజయవాడ వెలుతురు ఏప్రిల్ 05:
జాతీయ మీడియా అవినీతిమయం అని యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ పేర్కొనడం ప్రపంచ వింత అని కాపు పొలిటికల్ జేఏసీ చైర్మన్ వేల్పూరి శ్రీనివాస రావు పేర్కొన్నారు. అవినీతి సంఘం అధ్యక్షులుగా ఉన్న జగన్ అవినీతి గురించి మాట్లాడే అర్హత లేదని ఆయన విమర్శించారు. ఒక్క రూపాయి జీతం తీసుకుని లక్షల కోట్ల రూపాయలు ఎలా వచ్చాయని శ్రీనివాసరావు ప్రశ్నించారు . కుల ,మత, ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించే సాక్షి దినపత్రిక కి 500 కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ప్రభుత్వ ప్రకటనలు గా ఇవ్వడం నేరం కాదా అని జగన్ ని ప్రశ్నించారు. సాక్షి పత్రిక అవినీతి కి నిలువెత్తు నిదర్శనం అని, ఇలాంటి విష పత్రికలు ప్రజాస్వామ్యనికి అత్యంత ప్రమాదం అని సీనియర్ జర్నలిస్టు శ్రీనివాసరావు విమర్శించారు. సాక్షి పత్రిక ని బహిష్కరణ చేసి ఆంధ్రప్రదేశ్ ని కాపాడాలని ప్రజలు కి విజ్ఞప్తి చేశారు. జగన్ ప్రభుత్వం 100 చిన్న పత్రికలు కి ఒక్క రూపాయి కూడా ప్రభుత్వ ప్రకటనలు ఇవ్వకుండా మోసం చేసిందని పేర్కొన్నారు. జర్నలిస్ట్ లు మీద ఉక్కు పాదం మోపిన జగన్ జాతీయ మీడియా ని విమర్శలు చేయడం తగదన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఘనంగా నిర్వహణ మల్కాజిరిలో కాంగ్రెస్ నాయకుల నివాళులు

మల్కాజిరి, ఏప్రిల్ 05 వెలుతురు:
భారతదేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి 119వ జయంతి సందర్భంగా మల్కాజిరి ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మౌలాలి డివిజన్ పరిధిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి 186 మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ పాల్గొని, బాబు జగ్జీవన్ రామ్ గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో జగ్జీవన్ రామ్ గారి పాత్ర అపారమని, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు చంద్రశేఖర్, రైన్, మంద భాస్కర్, సంతోష్, ముబషీర్, మహేష్, ఎల్లం, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్, చింతల ప్రేమ్, ఫారుక్, యాకుబ్, మహమ్మద్, మహిళా నాయకురాలు మహిమదా జాన్వి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
నాయకులు బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సేవలో ముందుకు సాగాలని ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు.



## మంచాల మండల కేంద్రంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలో పాల్గొన్న సర్పంచ్ ఏర్పుల మానస వినయ్

మంచాల వెలుతురు ఏప్రిల్ 05:
మంచాల మండల కేంద్రంలోబాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు జగ్జీవన్ రా మ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు జగ్జీవన్ రామ్ సమాజంలోఅనగారిన వర్గాల సంక్షే మం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మాజీ ఉప ప్రధానిగా ఎన్నోసేవలు చేశారని చెప్పారు ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ఉప సర్పం చ్ పందుల లింగంగౌడ్ వార్డు సభ్యులు గ్యార జంగయ్య మాజీఎంపీటీసీ ఎడ్మనరేందర్ రెడ్డి నారెడ్డి హరికిషన్ రెడ్డి నీళ్ల కృష్ణ గడ్డం బాబయ్యా ఎలమోని యాదయ్య గడ్డం మహేష్ గడ్డం కిషోర్ రావుల ఆనంద్ తదిత రులు పాల్గొన్నారు

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలి: సైబరాబాద్ కమిషనర్

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) ఏప్రిల్ 05:



పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా యువత కాలనీ వాసులు ముందుండాలని సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ శ్రీజన (ఐఏఎస్) పేర్కొన్నారు. శనివారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో 30వ రోజు సందర్భంగా సైబరాబద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జీడిమెట్ల సర్కిల్ నందు ప్రత్యేక డ్రైవ్ క్లీనింగ్ పార్కులను శుభ్రపరచడం మరియు నిర్వహణ కోసం పార్కులను గుర్తించారు. మీనాక్షి ఎస్టేట్ కాలనీ పార్క్ ను సందర్శించారు అక్కడి పార్క్ లో ప్రజలతో ముఖాముఖీ మాట్లాడారు. పరిసర ప్రాంతాల్లో చెత్తచెదారాలు లేకుండా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో జీడిమెట్ల సర్కిల్ ఉప కమిషనర్ డి.శంకర్ సింగ్, UBD మేనేజర్ మహేందర్, డిప్యూటీ ఇఇ ఎస్ డబ్ల్యూఎం ఖాసిఫ్ హుస్సైన్, ఏఈ ఎస్ డబ్ల్యూ ఏం సాయి లికిత, జవాన్ జిలానీ పాషా, కాలనీవాసులు సిబ్బంది పాల్గొన్నారు.





## జగ్జీవన్ రామ్ ఆశయాలతో సమానత్వ పథంలో తెలంగాణ

- దళిత గౌరవానికి కాంగ్రెస్ అంకితభావం...
- 30 కోట్లతో కాచిగూడలో జగ్జీవన్ రామ్ భవన్....
- లోయర్ ట్యాంక్ బండ్ లో అంబేద్కర్ నాలెడ్జ్ పార్క్ నిర్మాణం...
- సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:
జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కేవలం స్మరణకే పరిమితం కాకుండా, దళిత ఆత్మగౌరవ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే సంకల్పదినంగా మార్చాలని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. సమానత్వం, న్యాయం, స్వాభిమానం అనే మహనీయుడు చూపిన మార్గంలో తెలంగాణ ప్రభుత్వం నడుస్తోందని ఆయన స్పష్టం చేశారు.
జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ, దళితులు, పేద, అణగారిన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించడం దళితుల పట్ల ఉన్న గౌరవానికి నిదర్శనమని అన్నారు.
జగ్జీవన్ రామ్ గారు దళితుల గౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయుడని, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన సాగించిన పోరాటం నేటి తరానికి ఆదర్శమని చెప్పారు.
కాచిగూడ లోని నింబోలి అడ్డలో 30 కోట్లతో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవన్ ను నిర్మిస్తున్నామని, లోయర్ ట్యాంక్ బండ్ లో పది అంతస్తులకు తగ్గకుండా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నాలెడ్జ్ పార్కును ఏర్పాటు చేస్తున్నామని, ఇందుకు అంగీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సబికుల హర్షధ్వానాల మధ్య వెల్లడించారు. అధికారంలో ఉన్నప్పటికీ అణగారిన వర్గాల పక్షాన నిలబడిన అరుదైన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అభివర్ణించారు. "అవకాశం లభిస్తే దళితుడు కూడా ఉన్నత నాయకత్వం చేపడతాడు" అనే నమ్మకాన్ని ఆయన కార్యాచరణతో నిరూపించారని అన్నారు.
ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ దేశానికి స్వాతంత్ర్యం మాత్రమే కాకుండా సామాజిక సమానత్వానికి పునాది వేసిందని మంత్రి తెలిపారు. రాజ్యాంగంలో ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కులు, రిజర్వేషన్లు కాంగ్రెస్ దృక్పథంతోనే సాధ్యమయ్యాయని చెప్పారు. భూమి సంస్కరణలు, విద్యా అవకాశాల ద్వారా పేదల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందని వివరించారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన పారదర్శకంగా సాగుతోందని, "దళితుల అభివృద్ధి ప్రభుత్వ ప్రాధాన్యత" అనే సంకల్పంతో పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సంక్షేమం మాత్రమే కాకుండా అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యమని స్పష్టం చేశారు. దళిత విద్యార్థులకు ఉన్నత విద్యలో బలమైన మద్దతు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్1, 2, 3, 4 వంటి పోటీ పరీక్షల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను త్వరలో ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. యువతకు ఉద్యోగ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. హైదరాబాద్ ట్యాంక్ బండ్ పరిసరాల్లో రూ.100 కోట్లతో 10 అంతస్తుల అంబేద్కర్ టవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. అలాగే నిబ్మోలి గడ్డ హాస్టల్‌కు ఆధునిక సౌకర్యాలతో నూతన భవనం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామ స్థాయిలో దళితుల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తూ, మహిళల



సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి చెప్పారు. ప్రభుత్వం ప్రజల దగ్గరకు వెళ్లే విధానాన్ని అవలంబిస్తూ ప్రతి బలహీన వర్గానికి అండగా నిలుస్తోందన్నారు. "దళిత ఓటు కాదు... దళిత గౌరవమే ముఖ్యమని కాంగ్రెస్ నమ్మకం. కాంగ్రెస్ పాలనలో భయం కాదు - భరోసా ఉంటుంది" అని మంత్రి స్పష్టం చేశారు. సమాజంలో చివరి వ్యక్తి వరకు అభివృద్ధి చేరేలా కృషి చేస్తూ, వివక్షలేని తెలంగాణ నిర్మాణమే లక్ష్యమని అన్నారు. చివరిగా, "జగ్జీవన్ రామ్ గారి ఆశయాలకు జై, దళిత ఐక్యతే మా బలం, సామాజిక న్యాయం కాంగ్రెస్ ధర్మం" అంటూ నినాదాలు చేశారు. ప్రతి దళిత కుటుంబానికి గౌరవం, ప్రతి యువకుడికి అవకాశం కల్పించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. "జగ్జీవన్ రామ్ కలల భారతాన్ని తెలంగాణలో సాకారం చేస్తాం" అని మంత్రి ముగించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, మంత్రులు వివేక్ వెంకటస్వామి, దామోదర రాజనర్సింహ, పార్లమెంట్ సభ్యులు మల్లు రవి, మాజీ పార్లమెంట్ సభ్యులు వి.హనుమంతరావు, ఎమ్మెల్సీ మరియు కౌన్సిల్ విప్ అద్దంకి దయాకర్ రావు, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామెల్, నాగరాజు, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, ప్రొఫెసర్ కాసిం, ఎస్సై కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం, జేబీ రాజు, మేడి పాపయ్య, ఉత్సవ కమిటీ నేతలు, పలువురు దళిత నాయకులు కార్యక్రమానికి హాజరై బాబు జగ్జీవన్ రామ్ కు ఘనంగా నివాళులర్పించారు. ప్రముఖ కళాకారుడు ఏపూరి సోమన్న ఆలపించిన గీతాలు ఆహుతులను ఉర్రూతలుగుంచాయి.

## 9 అంతస్తుల రాజగోపురం...
# ఈశాన్యన కోనేరు...

- మూడు రెట్లు పెరగనున్న దేవాలయ విస్తీర్ణం....
- రూ.225 కోట్లతో బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునఃనిర్మాణం
- శృంగేరి పీఠాధిపతుల అనుమతితో పనులు...




హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05: దక్షిణ భారత దేశంలోని ఏకైక జ్ఞాన సరస్వతి ఆలయం.. అక్షరాభ్యాసాలకు ఆలవాలమైన క్షేత్రం పునఃనిర్మాణంతో కొత్త శోభను సంతరించుకోబోతోంది. వేద వ్యాస మహర్షితో ప్రతిష్టతమైన ముగ్గురు అమ్మల ఆలయం ఆచారాలకు అనుగుణంగా సమున్నతమైన రాజగోపురం.. కోనేరు.. ఉత్తర ద్వారం అభివృద్ధి.. ధ్యాన మందిరాలతో మరింతగా భక్తుల మనస్సులను ఆకట్టకోనుంది. వేల ఏళ్ల ఘన చరిత్ర గల్గిన బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునః నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ.225 కోట్లను కేటాయించింది. పునః నిర్మాణ పనులకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సోమవారం భూమి పూజ చేయనున్నారు.
దక్షిణ గంగగా గుర్తింపు పొందిన పవిత్ర గోదావరి నదీ తీరంలోని బాసర క్షేత్రంలో జ్ఞాన సరస్వతి దేవి కొలువై ఉన్నారు.. కురుక్షేత్ర యుద్ధానంతరం ప్రశాంతత కోసం వేద వ్యాస మహర్షి గోదావరి తీరానికి వచ్చి బాసరలో నివసించారట.. ఆ సమయంలో స్వయంగా ఆయనే గోదావరి ఇసుకతో జ్ఞాన సరస్వతితో పాటు మహా లక్ష్మి, మహా కాళి అమ్మ వార్ల మూర్తులను ప్రతిష్ఠించారనేది స్థల పురాణం.. అలా ముగ్గురమ్మల కొలువైన క్షేత్రంగా బాసర ప్రసిద్ధి చెందింది.


**అక్షరాభ్యాసాలతో...**
జ్ఞాన సరస్వతి కొలువైన క్షేత్రం కావడంతో ప్రతి ఏటా పెద్ద సంఖ్యలో పిల్లలకు ఇక్కడ అక్షరాభ్యాసాలు చేయిస్తుంటారు. వసంత పంచమి, ఇతర పర్వ దినాల్లో అక్షరాభ్యాసాలకు వచ్చే పిల్లలు, తల్లిదండ్రులు, వారి బంధువులు, భక్తులతో ఆలయం కిటకిటలాడుతుంది. ప్రాచీన ఆలయం కావడం.. ఏటేటా పెరుగుతున్న భక్తుల సంఖ్యకు తగినట్లు అభివృద్ధి పనులు చేపట్టపోవడంతో భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ నేపథ్యంలో బాసర ఆలయ అభివృద్ధి చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సంకల్పించారు. సంప్రదాయాలు, ఆచారాలకు అనుగుణంగా ఆలయ అభివృద్ధి పనులు చేపట్టేందుకు మాస్టర్ ప్లాన్ తయారు చేయాలని అధికారులను ఆదేశించారు...

**శృంగేరి పీఠాధిపతుల అనుమతితో....**
బాసర ఆలయ పునఃనిర్మాణ పనులకు మాస్టర్ ప్లాన్ రూపొందించే ముందు అధికారులు శృంగేరి పీఠాధిపతులతో సంప్రదించారు.. గర్భాలయం, అర్ధ మండపం, రాజ గోపురం, ఇతర గోపురాలు, మాడ వీధులు, కోనేరు, ఉత్తర ద్వారాల నిర్మాణాలకు సంబంధించి పీఠాధిపతుల అనుమతులు తీసుకున్నారు.. వారి సూచనలకు అనుగుణంగా మాస్టర్ ప్లాన్‌ను రూపొందించారు.

**విశాలంగా.. సౌకర్యంగా....**
భక్తుల సంఖ్య.. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రస్తుతం 2 వేల చదరపు అడుగుల్లో ఉన్న గర్భాలయం, అర్ధ మండపాన్ని 5 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు. ఉత్తరం వైపున 9 అంతస్తుల రాజగోపురం, మిగిలిన మూడు దిక్కుల్లో 7 అతంస్తుల గోపురాలు, 33 అడుగుల వెడల్పుతో నాలుగు దిక్కుల మాడ వీధులు, ఉత్తర ద్వారం నిర్మించనున్నారు. మొత్తంగా ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల చదరపు అడుగుల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతున్నారు...

**శిలా నిర్మాణాలు...**
ఆలయంలో ప్రతి నిర్మాణాన్ని శిలలతో చేపట్టనున్నారు. 6 వేల మంది భక్తులకు అన్ని వసతులతో (ఫీడింగ్ రూమ్, ఫుడ్ స్టాల్స్, టాయిలెట్స్ తదితరాలతో) 70 వేల చదరపు అడుగులతో క్యూ కాంప్లెక్స్‌లు, 200 మంది ఏకకాలంలో కూర్చొని ధ్యానం చేసుకునేలా ధ్యాన మందిరం, 20 వేల చదరపు అడుగుల వైశాల్యంతో వంట శాల, భోజన శాలలు, ప్రసాద పంపిణీ కేంద్రం, ఈశాన్య దిక్కున కోనేరు... తూర్పు దిక్కున ఆధ్యాత్మికత పరిఢవిల్లేలా అద్భుతమైన తోరణాలు, సమాచార కేంద్రం, దేవాలయానికి ఉత్తర, తూర్పు దిక్కుల్లో రోడ్ల అభివృద్ధి, దేవాలయం నుంచి ఆవతలి వైపు వెళ్లేందుకు అండర్ పాస్, ఆవతలి వైపున సోలార్ రూఫ్‌టాప్‌తో వాహనాల పార్కింగ్, దేవాలయ ప్రాంగణంలో ఆహ్లాదకరమైన మొక్కలతో పుష్పవనం పనులు చేపట్టనున్నారు. ఆలయ ప్రాంగణం ఆవల హెల్త్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు.. భవిష్యత్‌లో ఆలయం వెనుక భాగం భారీ వృక్షాలతో ఆలరారేలా మొక్కలు నాటనున్నారు..

**పుష్కరాలకు వచ్చే వారికి....**
గోదావరి నది పుష్కరాలు వచ్చే ఏడాది జూన్ లో ప్రారంభంకానున్నాయి. పుష్కరాల సమయంలో లక్షలాది మంది భక్తులు పుణ్య స్నానాలకు బాసర గోదావరి తీరానికి చేరకుంటారు. వారికి అవసరమైన అన్ని వసతులు ప్రస్తుత మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా చేపట్టనున్నారు. ఏ ఒక్క భక్తుడు ఇబ్బంది పడకుండా అదే సమయంలో ఆలయ సంప్రదాయాలు, భక్తుల విశ్వాసాలకు అనుగుణంగా పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.



# యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలి



